
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 04, ఆగష్టు 2025 | 16 పేజీలు

2వ పేజీలో...

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తాం

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2 లో..

## 968 టిఎంసిల నీటి వాటా వినియోగించుకునేలా..

# ప్రాజెక్టుల నిర్మాణం

- రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- బనకచర్ల ప్రాజెక్టు ను అన్ని దశలలో అడ్డుకుంటాం
- తుమ్మిడి హెట్టి , ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం
- 3 కోట్ల 17 లక్షల జనాభాకు నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ సరఫరా
- పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు
- 3 బ్యారేజీలు లేకుండా రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి
- రామగుండంలో ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటుకు కృషి
- రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించు కునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహా హర కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు



16వ పేజీలో...

## బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేది ఎప్పుడో ?

-బిల్లులు మంజూరీకాక మధ్యలో నిలిచిన బ్రిడ్జి పనులు

- గ్రామస్తులకు తప్పని తిప్పలు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**
మండలంలోని యామాపూర్ ఫకీర్ కొండాపూర్ గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న వంతెన పనులు బిల్లులు చెల్లించలేక పోవడం వల్ల నిలిచిపోయాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామానికి వెళ్లడానికి రెండు రోడ్డు మార్గాలు ఉన్నాయి.



3వ పేజీలో...

## రాజన్నను దర్శించుకున్న మహారాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

**వేములవాడ, ప్రభాతవార్త.**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మహారాష్ట్ర రవాణా కమిషనర్ వివేక్ భీమన్వార్ ఆదివారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది,

# 968 టీఎంసీల నీటి వాటా వినియోగించుకునెలా ప్రాజెక్టుల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్ కోయ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక శాసన సభ్యుల కృషి మేరకు రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ పది లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా 75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం, ముర్మూరు, బ్రాహ్మణ పల్లి ,ఎల్లంపల్లి సోమనపల్లి, మద్దిరాల , తొట్యాల పురం మొదలగు గ్రామాలకు, 17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు, నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల పైగా ఎకరాలకు నీరు చేరుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రి సైతం శ్రీధర్ బాబు గారి సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి పేపర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం, నీటి హక్కులకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజకవర్గం, పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు అందించలేదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం లక్ష కోట్లు వృథా చేసిందని అన్నారు. తుమ్మడిహట్టి ప్రాజెక్టు 38 వేల కోట్లతో నిర్మించి ఉంటే నేడు గోదావరి పరివాహక ప్రాంతంలో కరువు ఉండేది కాదని అన్నారు. గత ప్రభుత్వం దోపిడి చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ, నీటీ పారుదల ప్రాజెక్టు సమన్వయంతో 3 బ్యారేజీలు నిరూపయోగంగా ఉండగా గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని అన్నారు. గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని అన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంథని రామగుండం, పెద్దపల్లి ఉన్నాయని, ఇక్కడ సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని అన్నారు. ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దోడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని , రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 85!! జనాభా కు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,.. ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు ఉమ్మడి జిల్లా మంత్రి గా తన వంతు కృషి చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు , ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ పంపిణీ చేస్తామని అన్నారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని, నేడు మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. బండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశామని అన్నారు. ప్రస్తుతం గత ప్రభుత్వాల తప్పిదాలను సరి చేస్తున్నామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేస్తే మన ప్రాంతంలో ఒక ఎకరా కు సాగు నీరు ఇవ్వలేదని విమర్శించారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరికరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు చేసినా నిర్మిస్తామని, కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేసే సర్వే కు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల నూతన ఆయకట్టు సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రైతులు అధిక ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ విస్తరణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతు ఆదాయ వనరులు పెంచే కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని రావాలని అన్నారు. రామగుండం ప్రాంతంలో ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశారాం సిమెంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయని , ఇక్కడ ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తామని అన్నారు. లారీ యాజమాన్యులకు ఉన్న సమస్యల పరిష్కారానికి రిపోర్ట్ అందించాలని మంత్రి కలెక్టరుకు సూచించారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరిక మేరకు స్థానిక బస్ స్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ...పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం 17ఎల్, 27 ఎల్ ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించే ప్రాజెక్టు పట్ల నిరక్ష్యంగా వ్యవహరించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశామని, ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యం అవుతుందని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రజల చిరకాల వాంచ రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రామగుండం ప్రాంతంలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మించాలని కోరారు. స్థానికంగా ధాన్యం నిల్వ చేసేందుకు అదనపు గోడౌన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ్య గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

# వికసిత గ్రామీణ భారతం బిజెపితోనే సాధ్యము

*తిరుమలగిరి ఆగస్టు 3 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంత రైతుల అభ్యున్నతి కోసం ప్రజల అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వము కృత నిశ్చయంతో పని చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు వికసిత గ్రామీణ భారతం బిజెపితోనే సాధ్యము.గ్రామీణ ప్రాంత రైతుల అభ్యున్నతి కోసం ప్రజల అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వము కృత నిశ్చయంతో పని చేస్తుందని ఆదివారం నాడు తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ఇంటింటి బిజెపి ప్రభుత్వ విజయాలు పేరుతో గ్రామీణ వికసితి భారత్ బిజెపి తోనే సాధ్యమని చెప్పారు గ్రామీణ ప్రాంతాలలో 4948 కోట్లతో 12,800 కిలోమీటర్ల రోడ్లు 383 వంతెనగరం నిర్మించి 17 లక్షల పైగా వీధి దీపాలతో గ్రామీణ ప్రాంతాలలో వెలుగును నింపిందని అన్నారు 100!! ఇళ్లకు నల్ల నీరు మరియు మరుగుదొడ్ల నిర్మాణం చేసింది అన్నారు అనేక కుటుంబాలకు చెందిన రెండు కోట్ల మంది నిరుపేదలకు లబ్ధిదారులకు దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమం చేసి నిరుపేద ప్రజల ఆకలి తీర్చిందని చెప్పారు కట్టెల పొయ్యి నుండి గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు పొగ నుండి విముక్తి కలిగించే లక్ష్యంగా ఉజ్వల యోజనతో కనెక్షన్లు గ్యాస్ సిలిండర్ తో సహా ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు చట్టసభలో 33!! రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తూ ఒక కీలక నిర్ణయం తీసుకొని మహిళా సాధికార కుకంకణం కట్టుకొని ఉన్నదని చెప్పారు ఎరువుల సమస్య పరిష్కారం కొర కు రామగుండం ఎరువుల కర్మా గారాన్నిపునరుద్ధరించిందని చెప్పారు ప్రతి మారుమూల ప్రాంతానికి విద్యా వైద్యాన్ని చేరువ చేస్తూ ఎయిమ్స్ ఆస్పత్రి ఏజెన్సీ ప్రాంతాల్లో సమ్మక్క సారక్క గిరిజన వర్సిటీలను ఏర్పాటు చేసిందని తెలిపారు తెలంగాణ ఆర్థిక ప్రగతికి ఊతమిస్తూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కాకతీయ టెక్స్టైల్స్ మిల్లులు వరంగల్లో ఏర్పాటు చేస్తూ ఆమోదం తెలిపినది చెప్పారు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు బిజెపి జిల్లా నాయకులు మూల వెంకటరెడ్డి చిర్ర బోయిన హనుమంతు అంజయ్య కుమార్ నక్క నాగరాజు పాక మహేష్ అవిలయ్య కడారి హరీష్ యాకు కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సిద్ధార్థ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 03, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో1989 90 విద్యా సంవత్సరపు ఎస్ఎస్ సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించుకొని భావోద్వేగానికి లోనయ్యారు. స్నేహితుల దినోత్సవం రోజున ఒక చోట చేరి సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మర్రు హనుమంతరావును ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకున్న నాటి విద్యార్థులంతా నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. ఎంతో మంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు సిద్ధార్థ హై స్కూల్ పునాది వేసిందన్నారు. నాటి విద్యార్థులు మాట్లాడుతూ తాము 2013లో మొదటిసారిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించామన్నారు. మరలా 12 సంవత్సరాల తర్వాత స్నేహితుల దినోత్సవం రోజున తామంత ఒకచోట కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ వేడుకలలో భాగంగా నాటి విద్యార్థులంతా కలిసి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాధిక, శిరీష, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, హనుమంతరావు, విజయకృష్ణ, మంజుల, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

# తుంగతుర్తి నియోజకవర్గ బీసీల ఆత్మగౌరవ సమావేశం

*తిరుమలగిరి ఆగస్టు 3 ప్రభాతవార్తబీసీల*

ఐక్యత కోసం వారి చైతన్యమే లక్ష్యంగా బీసీల లోని అన్ని కులాలను ఏకం చేసి రాజ్యాధికారం సాధించడమే ధ్యేయంగా బీసీలలోనే అన్ని కులాల ఆలోచనలు అన్నిటినీ కలిపి ఒకే ఆలోచనగా చేసి స్థాపించబడిన మన ఆలోచన సాధన సమితి అని వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు తెలిపారు బీసీల చైతన్యం గ్రామ బాట పేరుతో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో ఆదివారం రోజున బీసీల ఆత్మగౌరవ జెండా అయిన మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధ్యం కావాలంటే పార్లమెంటులో అధికార ప్రతిపక్ష పార్టీలు చిత్తశుద్ధి వహించి తొమ్మిదవ షెడ్యూలు సవరణ చేయడం ద్వారా సాధ్యమైతుందని దానికోసం బీసీలలోని అన్ని కులాలు ఒక్కటై ఐక్య కార్యాచరణ తీసుకొని పోరాటం చేయాలని తద్వారానే రిజర్వేషన్ సాధ్యమైతుందని అలాగే అసెంబ్లీ, పార్లమెంట్ చట్టసభలలో కూడా రిజర్వేషన్ వర్తింప చేయాలని 80 శాతం ఉన్న బీసీలు చట్టసభలలోకెళితే కచ్చితంగా రాజ్యాధికారం సాధ్యమని ఆయన గుర్తు చేశారు. బీసీలు చైతన్యం అయితేనే తప్ప వారి నాయకత్వంలో సబండ వర్గాలైన ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు ,మహిళలు, రైతులు, యువతను కలుపుకొని బహుజన రాజ్యం సాధించుకునే దిశగా కొట్లాడే అవకాశం ఉంటదని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య , మన ఆలోచన సాధన సమితి నాయకులు గిలకత్తుల రాము గౌడ్, సామాజిక ఉద్యమకారులు కందుకూరి ప్రవీణ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంబాబు, సిపిఎం పార్టీ నాయకుడు కడెం లింగయ్య, రజక పోరాట సంఘం నాయకులు పులిమామిడి సోమ!!య్య బిక్షం,డాక్టర్ ఆలేటి శంకర్, యాదవ సంఘం నాయకులు పయ్యావుల వెంకన్న, గాదరబోయిన లింగయ్య, కడెం మల్లయ్య, గౌడ్, మైనార్టీ సంఘం నాయకులు ఎండి రెహమాన్ అలీ, షేక్ ఖాసిం, ఎండి ఆదిల్, కుమ్మరి సంఘం నాయకులు బాల బిందెల సోమయ్య,గౌడ సంఘం నాయకులు కొంపెల్లి రామ్మూర్తి గౌడ్, గిలకత్తుల ఎల్లయ్య మాజీ కౌన్సిలర్ చిరబోయిన హనుమంతు యాదవ్, వడ్డెర కార్మిక సంఘం నాయకులు రూపాని రాములు, పల్లపు సైదులు, మంగలి సంఘం నాయకులు కొత్తగట్టు యాకయ్య, చిన్న యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు పంపిణీ చేస్తే కండ్లు మండుతున్నాయి

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు 144 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తే బిఆర్ఎస్ నాయకులకు కండ్లు మండుతున్నట్లు అనిపిస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం వేములవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకునే వారు ఎవరూ లేరని అన్నారు. మున్సిపల్ పరిధిలో వివిధ దరఖాస్తులు పరిశీలిస్తే సుమారు 2వేల ఫైలులకు లబ్ధిదారులకు ఇల్లు లేవని తెలిసిందని, అందరికీ తప్పకుండా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ హయాంలో ఇల్లు ఇచ్చి ఉంటే నేడు ఇంత మంది లబ్ధిదారులు ఉండేవారు కాదని అన్నారు. బిఆర్ఎస్ ఇలాంటి మాటలు మాట్లాడితే రానున్న రోజుల్లో ప్రజల నుంచి ఛీత్కారాలు ఇంకా ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకట స్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య, బింగి మహేష్, తూము మధు, పుల్కం రాజు, ఇప్ప పూల అజయ్, నామాల లక్ష్మీరాజు, కట్కూరి శ్రీనివాస్, నాగుల విష్ణు, అన్నారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్ తదితరులున్నారు.



## డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీలో
# బంధువులు, మద్దతుదారులకు కేటాయించుకున్న కాంగ్రెస్

వేములవాడ, ప్రభాతవార్త:



కాంగ్రెస్ నాయకులు డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీలో బంధువులు, మద్దతుదారులకు కేటాయించుకున్నారని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. వేములవాడలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పారదర్శకంగా లేని ఇండ్ల పంపిణీలో ఖచ్చితంగా న్యాయపరమైన పోరాటం చేస్తామని అన్నారు. నిర్మాణం సగంలోనే ఉండగా, కేవలం రానున్న మున్సిపల్ ఓట్ల కోసం మాత్రమే పంపిణీ చేయడం సరైంది కాదని అన్నారు. నిరుపేద ప్రజల పట్ల ప్రేమ, అభిమానం ఉంటే నిర్మాణాలు పూర్తి చేసి ఇచ్చి ఉంటే తాము పూర్తి స్థాయిలో స్వాగతించే వారమని, ఇండ్ల పంపిణీలో పూర్తిగా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పంపిణీ జరగలేదని అన్నారు. అన్ని సామాజిక వర్గాలకు రిజర్వేషన్ల ఆధారంగా పట్టాల పంపిణీ జరగాల్సి ఉండేదని, అధికారులు కూడా ఇందులో తప్పులు చేశారని, తప్పనిసరిగా దీనిపై సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. నిరుపేదల పక్షాన ఖచ్చితంగా వీటిపై నిలదీస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, మాజీ కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, ముద్రకోల వెంకటేశం, నాయకులు వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, కృపాల్, వెంకట్ రెడ్డి, పోతు అనిల్ కుమార్, పర్వేజ్, రాకేష్, సాయి, రఫీక్, దిలీప్ తదితరులున్నారు.

## ఘనంగా నేషనల్ లెవెల్ 79వ ఎడిషన్ మ్యూజిక్ అండ్ డాన్స్ ఫెస్టివల్

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా పేరుగాంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఓపెన్ స్లాబ్‌లో శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రావణ మాస శివపాద నృత్యనీరాజనం–2025 నృత్య సంగీత ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అతిరథ మహారథ నాట్య గురువులు, కళాకారులు, తల్లిదండ్రులు, బాల కళాకారులు అలంకార ప్రదక్షిణ చేసి శ్రీవారి పాదాలకు నృత్యార్చన చేశారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆలయ కార్యనిర్వహణ అధికారి (ఈవో) రాధాబాయి హాజరై, కళాకారులను సన్మానించి, అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాదిలా, ఈ సారి కూడా శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించే ఈ కళా యజ్ఞం భక్తులు, కళా ప్రేమికులు, సందర్శకుల సమక్షంలో విశేషంగా ఆకర్షణగా నిలిచింది.

## రాజన్నను దర్శించుకున్న మహారాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త.




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మహారాష్ట్ర రవాణా కమిషనర్ వివేక్ భీమన్వార్ ఆదివారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది, కమిషనర్‌ను ఆత్మీయంగా స్వాగతించి, ఆలయ విశేషాలు వివరించారు.

# నేరాలు-దారుణాలు

## గంజాయి మొక్కలు పెంచుతున్న
# నిందితుడు అరెస్ట్
## 241 గ్రాములు గల 4 గంజాయి మొక్కలు స్వాధీనం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామంలో గంజాయి మొక్కలు పెంచుతున్నారని అందిన సమాచారం మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రూరల్ ఎస్సై సధాకర్ ఆధ్వర్యంలో పోలీసు బృందం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలో నిందితుడు మొతుకు రాజు వయస్సు 24 సంవత్సరాలు 4 గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్నట్లు గుర్తించారు స్వాధీనం చేసుకున్న మొక్కల బరువు సుమారు 241 గ్రాములు ఉంటుందని నిందితుడిని అదుపులోకి తీసుకొని రూరల్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించి సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రకాల అక్రమ కార్యకలాపాలపై కఠినంగా చర్యలు తీసుకుంటూ నిరంతరం నిఘా పెట్టి తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు మత్తుపదార్థాల వ్యసనాన్ని నివారించేందుకు ఇలాంటి దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు గంజాయి సాగు రవాణా వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారి సమాచారం అందించాల్సిందిగా ప్రజలను కోరారు.

## అడవిలో అక్రమంగా చదును చేస్తూన్న ట్రాక్టర్ సీజ్

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని అటవీ రేంజ్ పరిధిలోని గోపాల్పూర్ లోని అడవిలో ఆక్రమంగా భూమిని చదును చేస్తు దున్నతున్న ట్రాక్టర్ ను ఆదివారం అటవీశాఖ అధికారులు సీజ్ చేసినట్లు రేంజ్ అధికారి రమేష్ తెలిపారు. మండలంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన కొండ మహేందర్ అడవి భూమిని చదును చేస్తున్న విషయం తెలిసిన వెంటనే బీట్ అధికారులు వెళ్లి పట్టుకున్నారు. అడవిలో చెట్లు నరికి వేయడం అడవి భూములను చదును చేయడం చట్టరీత్యా నేరమని ట్రాక్టర్ను సీజ్ చేసి రేంజ్ కార్యాలయానికి తరలించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి హనుమంతు, బీట్ అధికారులు ప్రదీప్, రామ్ సింగ్ ఉన్నారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి
### -పోలీసుల అదుపులో నలుగురు వ్యక్తులు
### -రూ. 4350 స్వాధీనం

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండలం లోని వెంపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు..సీసీఎస్ పోలీసులు పేకాట స్థావరంపై ఆదివారం దాడి చేశారు. ఈసందర్భంగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని,వారి వద్ద నుంచి రూ.4350 /లు,4 మొబైల్ ఫోన్స్ సీజ్ చేసినట్లు సీసీఎస్ పోలీసులు తెలిపారు.పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని మెట్ పల్లి పోలీసులకు అప్పగించగా..పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.ఈదాడుల్లో సీసీఎస్ ఎస్.ఐ రాజు,కానిస్టేబుల్ లు వినోద్,రమేశ్,కమలాకర్,సాజిద్ లు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో పలు విభాగాలను పర్యవేక్షించిన ఈఓ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని ప్రధాన విభాగాలను ఆలయ ఈఓ రాధాబాయి ఆదివారం పర్యవేక్షించారు. మెయిన్ టెంపుల్, ప్రసాద తయారీ విభాగం, ప్రసాద విక్రయ విభాగం, ప్రొటోకాల్ విభాగం, సెంట్రల్ గోదాం, బుకింగ్ కౌంటర్, ప్రచార శాఖ, భక్తుల సమాచార కేంద్రాల్లో నిర్వహణ తీరును ఆమె సమీక్షించారు. అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రసాదాల తయారీలో ఉపయోగించే పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సెంట్రల్ గోదాంలో సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ, టికెట్ కౌంటర్లలో జరిగే లా వాదేవీలు, సమాచార కేంద్రాల్లో భక్తులు అందే సేవలపై సమీక్షించారు. భక్తుల సమాచార కేంద్రంలోని సిబ్బంది భక్తులతో మర్యాదగా వ్యవహరించ చాలని సూచించారు. ప్రతి విభాగంలో రికార్డుల నిర్వహణ సరైన విధంగా కొనసాగించాలని సూచించారు.



# ఎమ్మెల్యేకు సవాలు విసరడం సిగ్గుచేటు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

20 ఏండ్ల నుండి రాజకీయం చేస్తూ కనీసం వార్డ్ మెంబర్ గా, కౌన్సిలర్ గా, ఎంపిటిసిగా గెలవని చిన్న నాయకుడు జువ్వాడి కృష్ణరావు రాష్ట్రంలోనే ముఖ్యమైన 150 మంది ప్రజాప్రతినిధుల్లో ఒకరైన ఎమ్మెల్యే సవాల్ కి పిలవడం సిగ్గుచేటని టిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మాజీ ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు లు అన్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్ రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండల నాయకులమైన మేము మీ రేవంత్ రెడ్డి ని సవాల్ కి పిలిస్తే ఎలా ఉంటదో.... కృష్ణరావు కూడా ఎమ్మెల్యే డా.సంజయ్ గారిని సవాల్ కి పిలవడం అదేవిదంగా ఉందని ఎద్దేవా చేశారు. సవాళ్లు బంద్ చేసి కోరుట్ల ప్రజలు అయిదు సార్లు ఎందుకు ఓడగొట్టిన్రో ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో యూరియా కొరత ఉందన్న విషయం వాస్తవమని, అధికారంలో ఉండి రైతులకు మేలు చేయాలి తప్ప, ప్రతిపక్ష నాయకులని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడం తగదన్నారు.. మీరు ఎంత రెచ్చగొట్టిన మేము ప్రజలపక్షాన ఉంటం తప్ప



నీ లాంటి చిన్న స్థాయి నాయకుల మాటలు పట్టించుకోమన్నారు. ధర్మపురి వాసి అయిన జువ్వాడి కృష్ణరావుకు అయిదు సార్లు ఓడగొట్టిన కోరుట్ల నియోజవకవర్గ ప్రజలంటే ఈర్ష అని, అందుకే ప్రశాంతంగా ఉన్న కోరుట్లలో అలజడి సృష్టిచాలని కుట్ర చేస్తున్నారన్నారు. తాము ప్రెస్ మీట్ని పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

## రెస్టారెంట్లు టిఫిన్, చికెన్ సెంటర్లలో తనిఖీలు.. జరిమానాలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు టిఫిన్, చికెన్ సెంటర్లు లో తనిఖీలు నిల్వ ఉంచిన పదార్థాలు, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు చికెన్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా రూ. 13వేల 500 జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉదేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలన్నారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన



చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందిం చాలని తెలిపారు. లేనిచో ఎస్డబ్ల్యూఎమ్ 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు బాలే అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు మధు, రాహుల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది , రమేష్,హేమంత్, జవాన్ రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన మేడిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బర్ల సాయమ్మ, ఒడ్డెవెని జల, మ్యాకల లక్ష్మి ్మ, బత్తుల జల, నీరటి అమృత లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్క ఇల్లు కోసం గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని, ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయ్యిందన్నారు. మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి కాచారం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆదివారం మండల నాయకులతో కలిసి సందర్శించి ఇల్లు నిర్మాణాన్ని పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈకార్యక్రమంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు మేధారి లాజర్, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు మేధారి లక్ష్మి ్మ రాజన్న, ప్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, గడ్డం జలంధర్ రెడ్డి, ముస్కెం జలంధర్ గౌడ్, మరిపెల్లి స్వామి గౌడ్, శ్రీపతి దామోదర్, వేముల లింబాద్రి, మునుగురి గణేష్, అంగడి ఆనంద్, డప్పు ప్రేమ్ సాగర్, దేశెట్టి గంగాధర్, బర్ల గంగాధర్, బడుగు పోచయ్య, బడుగు నర్సయ్య, పనుగంటి రాజేష్, బర్ల అనుదీప్, దేశెట్టి రాజేందర్, ఆర్మూరి రాజేష్, మ్యాకల రాజు, మెండు ప్రవీణ్, వేములవాడ మధు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. .

# సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాకు చెందిన ఎనమిది మంది లబ్బిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1,60,000/ రూపాయలు విలువగల చెక్కులను ఈరోజు జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ,మాజీ పాక్స్ ఛైర్మన్ సాగి సత్యం రావు, వొళ్ళెం మల్లేశం, అల్లాల ఆనంద్ రావు,వొళ్ళాల గంగాధర్, దయ్యాల మల్లారెడ్డి, కోరుకంటి రాము, కుడిక్యాల సర్వేశ్వర్ ,తేలు రాజు,ఆరవెల్లి లక్మన్,పులి మల్లేశం గౌడ్,బుర్ర శ్రీధర్ గౌడ్, అస్గర్ మహమ్మద్ ఖాన్ , గోడిసెల సిద్ధార్థ్ గౌడ్,గంగిపెల్లి వేణుమాధవ్, తుమ్మ గంగాధర్,గంగిపెల్లి శేకర్,నీలి ప్రతాప్,గంగిపెల్లి పవన్ కుమార్,గాజుల శ్రీనివాస్, , చెట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సుకుమార్ జయంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ కి చెందిన ఉయ్యాల సుకుమార్ జయంతి వేడుకలు పట్టణంలోని అంబేద్కర్ నగర్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పలుకలు, నోట్ బుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సుకుమార్ చిన్న వయసులోనే అనేక సేవా కార్యక్రమాలు చేశాడని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మరణం తీరని లోటు అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఉయ్యాల నరసయ్య, ప్రముఖ వైద్యులు రేగొండ రాజేష్, రిపోర్టర్ బలిజ రాజారెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వనతడుపుల మురళి, ప్రకాష్, గిన్నెల శ్రీకాంత్, రేగొండ శిరీష్, ఉయ్యాల శోభన్, కండ్లే మైకల్, ఉయ్యాల శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావు , ఉపాధ్యాయులు, విద్యార్థులు, సుకుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య ప్రతీ ఒక్కరికి అందాలి

## -యూఎస్పీసి ఆధ్వర్యంలో

## ఈ నెల 5న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

## -టిఎస్ యూటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకటేష్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా టిఎస్ యూటీఫ్ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకట్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ప్రభుత్వ విద్య అందాలన్నారు. నూతనంగా తెరిచినా పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించి మోలిక సౌకర్యాలు కల్పించాలన్నారు.ఉపాధ్యాయులకు ప్రారంభించిన ఎఫ్ ఆర్ ఏస్ ను స్వాగతిస్తున్నామన్నారు. పెండింగ్ లో ఉన్న కరువుభత్యాన్ని మంజూరు చేయాలన్నారు. విద్య, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరం కోసం యూఎస్పీసి ఆధ్వర్యంలో ఈ నెల ఐదున జరిగే జిల్లా స్థాయిలో ధర్నాను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్,అంబటి భూమేశ్వర్, కార్యదర్శి గడ్డలు శ్రీధర్, ఆడిట్ కమిటీ సభ్యులు సిరిపురం శ్రీనివాస్, బల్ల సత్యనారాయణ, నాగరాజు, శ్యామకూర శ్రీనివాస్, నిరంజన్, చిరంజీవి,యాదగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాష్ రావు ,పి.సి.హన్మంత రెడ్డి,ప్రభాకర్ రావు,రాధ తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని జగిత్యాల పట్టణం, మల్యాల,పెగడపల్లి,ధర్మపురి, కోడీమ్యాల, కోరుట్ల,కథలపూర్,మెట్‌పల్లి,మల్లాపూర్,ఇబ్రహీంపట్నం,మేడిపల్లి మండలాలకు చెందిన ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు.,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్



6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.

## సీఎస్ఐ వెస్లీ చర్చిలో వన మహోత్సవం


జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో ఆదివారం చర్చి కాంపౌండ్ లో, ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల పాస్ట్రేట్ చైర్మన్, ఆలయ గురువు జీవరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చర్చి కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఒలివ మొక్కను నాటారు. ఈ సందర్భంగా జీవరత్నం పరిశుద్ధ బైబిల్ గ్రంథంలో విశిష్టత కలిగిన ఒలివ మొక్క ప్రత్యేకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కంటి చికిత్సల శిబిరం విజయవంతం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు చెందిన జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 22 మందికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలను చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటికి సంబంధించిన వైరస్ గురించి వివరించి వాటి నుండి కంటి చూపును కాపాడుకోవాలని సూచించారు. ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, శ్రీనివాస్ రావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ ఎస్సై రవికిరణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ ఎస్ఐ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన సిహెచ్ రవి కిరణ్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని మెగా డాన్స్ పోటీలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆగష్టు 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని అఖిల భారత చిరంజీవి యువత పిలుపు మేరకు జగిత్యాల జిల్లాలోని, ఇషా స్కూల్ ఆఫ్ నాలెడ్జ్ అరవింద నగర్ పాఠశాలలో జగిత్యాల జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతితులుగా జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కం జనార్దన్, జనసేన జగిత్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు మొగుళోజి విజయ, గ్రాండ్ మాస్టర్ టెక్నో శ్రీధర్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ కట్ట రమేష్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్సై వంగ రవి రెడ్డి, జర్నలిస్ట్ మరియు సీనియర్ కొరియోగ్రాఫర్ మల్యాల సతీష్ కుమార్, జగిత్యాల జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు ఎండీ పాషా, వైస్ ప్రెసిడెంట్ నాగుల శ్యామ్ గౌడ్, జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ వోడ్నాల రాజేష్, డైరెక్టర్ లు, అలిశెట్టి వెంకటేష్,పెండెం గంగాధర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేశఖండన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు మోరపల్లి సత్యనారాయణ రావు మనుమని కేశాఖండన కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా సంజయ్ కుమార్ రాధిక.ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రావు,మంచాల కృష్ణ,టివి సూర్యం,పురుషోత్తం రావు,ఆత్మచరణ్ రావు,డా.అనూప్ రావు,సిరిసిల్ల శ్రీనివాస్, రాజనర్సింగ రావు,పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



శ్రావణ మాసం, శుక్ల పక్షం, నవమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ.సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం – సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదిపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ !!ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు, ధర్మకర్తలు భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్ మరియు రమేష్, ఉమాపతి, రాజేష్,అర్చకులు నాగరాజు,తదితరభక్తులు, మాతలు భక్తులు పాల్గొన్నారు.

## మిత్రుల కలయికతోనే ప్రశాంతత మానసిక ఉల్లాసం

-ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :



జగిత్యాల పట్టణం లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ చిన్ననాటి మిత్రులు.ఈ సందర్భంగా స్నేహితులకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి స్వీట్ తినిపించారు.ప్రతి వ్యక్తి విజయంలో మిత్రుల సహకారం గొప్పదని అన్నారు.

## అపీ, రోటరీ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 22 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ .అనంతరం ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,శ్రీనివాస్ రావు, ఆసుపత్రి సిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీలో ఎలాంటి యూరియా కొరత లేదు
**-పిఏసిఎస్ చైర్మన్ బాస శ్రావణ్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ ప్రాథమిక సహకార సంఘం లో ఎలాంటి యూరియా కొరత లేదని సింగిల్ విండో చైర్మన్ బాస శ్రావణ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి రైతుకు వారు వేసిన పొలం విస్తీర్ణం బట్టి యూరియా పంపిణీ చేస్తున్నామని, యూరియా కొరత అవుతుందనే వదంతులతో రైతులు తమ ఇళ్లల్లో యూరియా సంచులు నిల్వ చేసుకోవద్దని తెలిపారు. తిమ్మాపూర్ సొసైటీ పరిధిలోని తిమ్మాపూర్, గోధూర్ గ్రామాలలో రైతులకు సరిపడ యూరియా దిగుమతి చేసుకొని సరఫరా చేస్తున్నామని, ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటివరకు 4050 బ్యాగులు సుమారు 182. 25టన్నుల యూరియా సొసైటీ ద్వారా పరిధిలో పంపిణీ చేశామన్నారు. దయచేసి రైతులు తమకు సరిపడా యూరియాని మాత్రమే కొనుగోలు చేసుకుని తీసుకెళ్లాలని, నిబంధనల మేరకే ప్రతి ఒక్క రైతుకు యూరియా సరఫరా చేస్తున్నామని తెలియజేసారు.

## అంతిమ యాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే
సారంగాపూర్ ప్రభాత వార్త:



సారంగాపూర్ మండలం లో పోచంపేట గ్రామానికి చెందిన నాయకులు శీలం మల్లేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గ్రామంలో మల్లేశం అంతిమ యాత్ర లో పాల్గొన్నారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన వెంట నాయకులు శేఖర్ గౌడ్ గంగాధర్ గౌడ్ ఆంజనేయులు,పల్లికొండ రవి,లింగారెడ్డి,స్వామి,జనార్దన్ గౌడ్,అరవింద్ గౌడ్,రమణ రావు,రవి,నాయకులు తదితరులు ఉన్నారు.

## పోచంపేటకు చెందిన వ్యక్తి మృతి
**-అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

సారంగాపూర్ ప్రభాత వార్త:



సారంగాపూర్ మండలం లో పోచంపేట గ్రామానికి చెందిన వ్యక్తి శీలం మల్లేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి గ్రామంలో మల్లేశం అంతిమ యాత్ర లో పాల్గొన్నారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఆయన వెంట నాయకులు రాజిరెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే
జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన యడమల తిరుపతి రెడ్డి తండ్రి యడమల లక్ష్మారెడ్డి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట గ్రామ నాయకులు చెరుకు జాన్ పురిపాటి రాజిరెడ్డి సత్తిరెడ్డి ఏలేటి రాజిరెడ్డి చంద్రారెడ్డి వెంకట్ రెడ్డి



## ఆగస్టు 6న జగిత్యాలలో
# దివ్యాంగుల మహా గర్జన
జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల రూరల్ నర్సింగాపూర్ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పొడేటి సునీల్ కో ఇన్చార్జ్ నల్వాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో పెన్షన్ దారులు దివ్యాంగులు వృద్ధులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ దారులు అందరికీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని హామీ ఇచ్చి ఇప్పటివరకు పెంచకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆగస్టు 13న చలో హైదరాబాద్ దివ్యాంగుల మహాగర్జన విజయవంతం చేయడంలో భాగంగా ఆగస్టు 6న జగిత్యాల ఎల్ జి గార్డెన్ లో దివ్యాంగుల మహా గర్జన నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు మందకృష్ణ మాదిగ వస్తున్నారని ఈ సభను వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు ఇతర పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సంగెపు ముత్తు నాయకులు రమేష్ కొమురయ్యా నరేష్, శంకర్ రాజేష్ మల్లేష్ పెన్షన్ దారులు దివ్యాంగులు వృద్ధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్వర్ణకార సంఘ కరపత్ర ఆవిష్కరణ
## సభ్యత్వ నమోదు కార్యక్రమం
జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా స్వర్ణ కార సంఘము కరపత్ర ఆవిష్కరణ మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన జిల్లా స్వర్ణకార సంఘం. ఈ కార్యక్రమం లో కుల పెద్దలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల జిల్లా స్వర్ణకార సమాజం యొక్క ఉనికిని అస్తిత్వానికి నాటి నుండి నేటి వరకు అగ్రస్థానంగా ఉంటు వస్తుందని , వృత్తిపరంగా మనం ఒక్క చోట చేరి మన సత్తాను మన అస్థిత్వాన్ని చాటాల్సిన సమయం ఆసన్నమైందని, కలిసికట్టుగా నిలబడటం అనివార్యంగా మారింది కాబట్టి ఇప్పటికి జిల్లాలో దశాబ్ద కాలం వెనక్కి వెళ్ళి పోయాం అలాగే 9 సంవత్సరాల క్రితం జిల్లా ఎన్నికల్లో 2058 ఓట్లు ఉండగా నేడు అవి 424 ఓట్లకు కుదించబడి దాదాపు 1634 మంది సభ్యుల ఓటు హక్కులను హరించారని, ఇలా ఎందరో ముఖ్యమైన సంఘానికి ఎంతో సేవ చేసిన పెద్దలను విస్మరించడం హాస్యాస్పదం మరియు వారిని అగౌరవపరచడమే అవుతుంది. కావున ఇలాంటి తప్పిదాలు జరగడంతో ఓటు హక్కులు కోల్పోయిన వారి మనోవేదన నుండి ఈ సంఘము (జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘము) (రి.నెం. 4552025) రిజిస్ట్రేషన్ తో ఆవిర్భవించిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా సంఘము అధ్యక్షులు ఇల్లెందుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి గంగాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులుబొందుకూరి అగయ్య,సహాయకార్యదర్శి భూమాచారి, కోశాధికారి బెజ్జారపుశ్రీధర్ కుమార్ , కార్యవర్గ సభ్యులు కట్ట నవీన్ కుమార్ ,ఈశ్వరోజు శ్రీకాంత్ , కుల పెద్దలు వంగల సంజీవ్ ,కట్ట విజయ్, కత్రోజు అజయ్, ఇల్లేందుల శ్రీనివాస్, ఇల్లేందుల బ్రమ్మయ్య, తునికి వెంకటాచారి, కోటగిరి వేణుమానోహర్, తుమ్మనపెల్లి గంగాధర్, వంగల రామస్వామి, తుమ్మనపెల్లి రవి, పాంచాల శ్రీనివాస్, కదార్ల రవి కుమార్, సింహరాజు శ్రీనివాస్, గుగ్గిళ్ల రమణ, మారుతీ, ఎగ్యారపు ఆనందం, కత్రోజు వినయ్, మరియు జిల్లా స్వర్ణ కార సభ్యులు, కుల బంధావులు పాల్గొన్నారు

## మెట్‌పల్లి వార్త



## స్థానిక ఎలక్షన్లో గెలుపే
## లక్ష్యంగా పనిచేయాలి
**-కోరుట్ల నియోజకవర్గ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు**

మల్లాపూర్ ప్రభాతవార్త:



స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరుట్ల నియోజకవర్గ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు ఆదివారం మాట్లాడారు. మల్లాపూర్ మండలం లోని ముత్యంపేట్, మల్లాపూర్, వాల్గొండ, పాతదామరాజు పల్లి , గ్రామాలలో పలు సంఘాలకు కోసం ఎంపీ ల్యాండ్స్!! నుండి!!నిధులు మంజూరు!! అయ్యాయి. మంజూరై!!న ప్రొసీడింగ్ పత్రాలను!!ఆయా సంఘాలకు అందజేశారు, మాట్లాడుతూ కులాల అభ్యున్నతికి బిజెపి పార్టీ ఎంపీ అరవింద్ కృషి మరువలేదని,సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. బిజెపి శ్రేణులు రాబోయే పంచాయతీ!! స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు, మల్లాపూర్ బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ పార్టీ ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాసన్, జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మీకాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు, నాయకులు లవంగ శివ గజ్జి శ్రీను కాంతయాచారి మామిడాల గంగాధర్ వాకిడి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంఘ భవనానికి
## ప్రొసీడింగ్ పత్రం అందజేత
మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



బోయవాడలో 14వ వార్డులో గంగపుత్ర గుండ్ల సంఘ భవన నిర్మాణానికి ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుండి మూడు లక్షల రూపాయల ప్రొస్టింగ్ పత్రాలను వార్డు బిజెపి ఇన్చార్జి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధోనికెల నవీన్ సంఘ అధ్యక్షులకు అందజేశారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అన్ని కమ్యూనిటీలకు, సంఘ భవనాలు నిధులు అందజేస్తామని పేర్కొన్నారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ గంగపుత్ర గుండ్ల సంఘ కమ్యూనిటీ భవనానికి ఎంపి అరవింద్ నిధులు మంజూరుకు సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ రఘులకు సంఘ అధ్యక్షుల ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో ఎంపీ నిధులు నుండి అన్ని కులా సంఘాల కమ్యూనిటీ హాళ్ల కొరకు నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఆర్మూర్ రాజేష్. ఆర్మూర్ నరేందర్. సుంకేట విజయ్. తోపారపు రాజేందర్, తోపారపు నాగయ్య లోలావు అనిల్ మగ్గిడి సురేష్. ఆర్మూర్ గంగాధర్. దొనికెల ప్రవీణ్ .సుంకేటి గంగాధర్ .ఆర్మూర్ ప్రశాంత్. ధర్మరాజు. శంకర్. గంగాధర్. పోచయ్య .లింగయ్య. దేవేందర్. మహేష్ . నితీష్ కుమార్ .నితిన్. అశోక్. రాజేందర్ తదితరులు గంగపుత్ర గుండ్ల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై విస్తృత ప్రచారం

గంభీరావుపేట,ప్రభాతవార్త:



రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా అమలు చేస్తున్న పథకాలపై బిజెపి నాయకులు ఆదివారము గంభీరావుపేట మండల కేంద్రంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మహా సంపార్క్ అభియాన్ లో భాగంగా మండల బిజెపి అధ్యక్షుడు కోడ రమేష్ ఆధ్వర్యంలో కరపత్రాల ద్వారా ప్రచారం చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేంద్ర ప్రభుత్వ పథకాల కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్రంలో 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ విఫలం, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలుపరిచలేని రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. 420 హామీలతో ప్రజా పాలన అంటూ గద్దెనెక్కి 20 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు మరిచి, గ్రామాల అభివృద్ధి గాలికి వదిలి ఓటమి భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించడం లేదని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడమే బిజెపి నాయకుల ప్రధాన లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, ప్రసాద్ రెడ్డి, జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బిద్ది నర్సింలు, కోశాధికారి నాగరాజుగౌడ్, సీనియర్ నాయకులు గంట అశోక్, రాజు గౌడ్, రాజేందర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, దేవేందర్ యాదవ్, భాస్కర్ నాయక్, శ్రీనివాస్ చారి లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ సాకారముతో ఆదివారం సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. మండలములోని సోమారం పేటలో స్మశాన వాటిక వద్ద 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి బిజెపి నాయకులు భూమి పూజ చేసి ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు విడుదల అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ కాసం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి దుద్దెడ రాజు, సీనియర్ నాయకులు పోరెడ్డి రఘుపతి రెడ్డి, కొత్త శ్రీనివాస్ రెడ్డి, మేక శ్రీనివాస్, శ్రీకాంత్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ వేదికగా మండల యువ న్యాయవాది

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో జరిగిన న్యాయ వాదుల సదస్సుకు మండలానికి చెందిన యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి పాల్గొన్నట్లు ఆదివారం తెలిపారు. మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన తిరుపతి ఢిల్లీలో నిర్వహించిన సదస్సులో తన ప్రెజెంటేషన్ అందించారు. రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, దృక్పథం అనే అంశం పై శనివారం న్యాయవాదుల సదస్సులో మాట్లాడారు. ఈ సదస్సులో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నేతలు, అనేక మంది సీనియర్ న్యాయవాదులు, సీనియర్ రాజకీయ నేతల ముందు తాను మాట్లాడే అవకాశం దక్కించుకున్న యువ వకీలుకు మండల వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు గడప గడపకు తీసుకెళ్లాలి

**- మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, అభివృద్ధిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లోని గడపగడపకు తీసుకెళ్లాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ పిలుపునిచ్చారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దొమ్మాట నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, రాష్ట్ర బిసి అధికార ప్రతినిధి పర్ష హన్మండ్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వము సిద్ధంగా ఉందని ప్రతి ఒక్క కార్యకర్త అభ్యర్థుల గెలుపుకు సన్నద్ధం కావాలని కోరారు. పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలు అమలు చేయడమే కాకుండా, ప్రజల శ్రేయస్సుకోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను బలోపేతం చేయాలన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, సూచనలు సలహాలు పరిగణంలోకి తీసుకుని ఆ దిశగా వెళ్లడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలపై అధికారులకు చేరవేసే బాధ్యత మాపై ఉందని కార్యకర్తలకు భరోసా కల్పించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలకు తగిన గుణపాఠం తెలిపే విధంగా గ్రామాల్లోని ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. సమావేశంలో వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు, క్రియాశీల సభ్యులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

# స్వీట్ మెమొరీస్ చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయి


వీర్నపల్లి ప్రభాత వార్త:



స్నేహితుల దినోత్సవం రోజున 16 ఏండ్లకు కలిసిన స్నేహితులువీర్నపల్లిలో 16 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న మిత్రులు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా కలుసుకున్నారు, చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు, 2008-09 సంవత్సరంలో జడ్పి హై స్కూల్లో పదవ తరగతి పూర్తి చేశామని గుర్తు చేశారు, స్నేహితుల దినోత్సవం సందర్భంగా కలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, ఉదయం నుండి సాయంత్రం వరకు స్నేహితులు ఒక్కచోట చేరి ఆనందంగా గడిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో వెలకట్టలేనిది స్నేహమని, స్నేహితులు ప్రయాణానికి దూరంగా ఉన్న మనస్సులో మాత్రం ఎల్లప్పుడూ దగ్గరగా ఉంటారని చదువు పూర్తాయి ఎవ్వరి జీవితాలు వారు గడుపుతున్న స్నేహితులు కలవగానే మనస్సులో ఓ తెలియని జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయని అన్నారు ఈ సందర్భంగా స్నేహితుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుజాత, సరిత, జ్యోతి, స్రవంతి, రాజేశ్వరి, శిరిష, లావణ్య, రజిత, రాధ, ప్రమోష, మోనిక తదితరులు పాల్గొన్నారు

# ఇది సేవా కార్యక్రమం... రాజకీయాలతో సంబంధం లేదు...

చండూరు రూరల్, 3ఆగష్టు, ప్రభాతవార్త:



చండూరు మండలంలో గల బంగారిగడ్డ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 6వ విడత ఉచిత కంటివైద్య శిబిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో పేదలకు కంటి సమస్యలనేది ఉండకుండా చూస్తామని అన్నారు. ఇది సేవా కార్యక్రమమని, రాజకీయాలతో సంబంధంలేదని అన్నారు. రాబోయే కాలంలో మునుగోడులోనే కంటి ఆసుపత్రి నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉచిత కంటిఆపరేషన్‌లు నిర్వహిస్తామని తెలిపారు. తుమ్మిడిహట్టివద్ద నీరు లభ్యత ఉన్నా కూడా కాదని మేడిగడ్డవద్ద నిర్మించారని, కాళేశ్వరంలో డిజైన్‌లోపం, అశ్రద్ధ, నిర్లక్ష్యం, అవినీతి చోటు చేసుకుందని, కారకులు ఎంతటివారైనా సరే ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని సూచించారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి లక్షల కోట్ల అప్పులుచేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినవారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పల్లె వెంకన్న, ఎండి సుజావుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు, తలారి నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దోటి వెంకటేష్‌యాదవ్, డా. కోడి బొమ్మరబోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# శిశువుకు తల్లిపాలే.. అమృతం

*చిట్యాల రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త :*

అప్పుడే జన్మించిన శిశువుకు తల్లిపాలు అమృతంతో సమానం. అవి బిడ్డకు ఆరోగ్యంతో పాటు రోగ నిరోధక శక్తిని, శరీర, మానసిక ఎదుగుదలకు తోడ్పడతాయి. మొదటి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా సిఫార్సు చేసింది. ఇంత ఆవశ్యకత ఉన్న తల్లిపాలు ఉరుకుల, పరుగుల జీవనంలో బిడ్డకు అందడం లేదు. పాశ్చాత్య పోకడలకు పోయి స్వచ్ఛమైన అమ్మపాలను కొందరు ఆవిరి చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులకు అడ్డుకట్ట వేసేందుకు ఈనెల 1న ప్రారంభమైన వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించేందుకు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, వైద్య సిబ్బంది కలిసి విస్తృత ప్రచారం చేస్తోంది. ఈఏడాది ఖితల్లి పాలకు ప్రాధాన్యం ఇవ్వండి... అందుకోసం స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మించండిఖి అనే నినాదంతో వారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు.

## ముర్రుపాలతో ప్రయోజనాలు..

శిశువు పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలి. దీనివల్ల శిశువు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ప్రతి వంద మిల్లీ లీటర్ల తల్లి పాలల్లో ప్రోటీన్లు 1.1 గ్రాములు, కొవ్వు 4. 2 గ్రాములు, లాక్టోస్ 7 గ్రాములతో పాటు సోడియం, కాల్షియం ఫాస్పరస్, కార్బోహైడ్రేట్లుంటాయి.

!! డయేరియా, శ్వాసకోశ వ్యాధులు, పచ్చకామెర్లు, అంటు వ్యాధుల నుంచి కాపాడతాయి. విటమిన్ ఏ, కే ఎక్కువగా ఉంటాయి.

!! పుట్టిన గంట నుంచి మూడు రోజులపాటు లభించే ఈ పాలతో పాటు ఆరు నెలల వరకు తల్లిపాలు తాగిన వారిలో రోగ నిరోధక శక్తి పెరిగి, పిల్లలు చురుగ్గా ఉంటారని ఓ సర్వేలో వెల్లడైంది.



# గట్టుదుద్దెనపల్లి సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు

**మానకొండూర్,ప్రభాతవార్త:**

మానకొండూర్ మండలంలోని గట్టుదుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సంఘ భవనం, ఎరువుల విక్రయ సముధాయ భవనం ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకారమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కొండూరి రవీందర్‌రావు తో కలిసి ప్రారంభించారు. అనంత రంగట్టుదుద్దనపల్లి సంఘం వ్యవస్థాపకులు ఆనబేరి రమణారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాన కొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘాలను కాపాడు కోవాల్సి న బాధ్యత రైతుల పైన ఉందన్నారు. సంఘం నుంచి తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లిస్తేనే సంఘాలు అభివృద్ధిలో కొనసాగుతాయన్నారు.గట్టుదుద్దనపల్లి సంఘాని కి రాష్ట్రంలో మంచి గుర్తింపు ఉందని దాన్ని



కాపాడుకోవాల్సి న భాద్యత రైతులపై ఉంద న్నారు.సొసైటీ చైర్మన్ ఎనబేరి రాధా కిషన్ రావు, పాలకవర్గం కృషి ఫలితంగానే సంఘల అభివృద్ధి చెందిందని అభినందించారు. రాబోయే రోజుల్లో సొసైటీ చైర్మన్ గా నామిటెడ్ పదవులను కేటా యించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంద న్నారు. రోడ్డు విస్తరణలో బాగంగా సంఘం భవ నాన్ని కోల్పోవడం జరిగిందన్నారు.రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చొరువ తీసుకొని సంఘాభివృద్ధికి కృషి చేసిందన్నారు.20 ఏళ్లుగా కొండూరి రవీందర్రావు రైతులకు అందిస్తున్న సేవల పట్ల ఎమ్మెల్యే ప్రత్యేక అభినందించారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ రామానుజ చార్యులు, సంఘం పిఐసి చైర్మన్ అనబెరి రాధా కిషన్ రావు,పిఐసి వైస్ చైర్మన్ కర్క అనంతరెడ్డి,పిఐసి సభ్యులు మ్యాదరి మల్లేశం, పెంచాల రాజయ్య, చిరుతల యాదగిరి,



ఔదరి విజయ,కర్క చంద్రశేఖర్‌రెడ్డి,గుంటి మల్లేశం,పాశంసమ్మయ్య, చెన్నాడి నరసింహారెడ్డి, అన్నాడి జలపతి రెడ్డి, సొసైటీ సీఈఓ గోండ రామయ్య, తాసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రవీంద్ర చారి,మండల మార్కెట్‌చైర్మన్ ఓదెలు,వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మల్లారెడ్డి, స్వామి రెడ్డి, మధుకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి , కొంద్ర సురేష్, ఎడ్ల శ్రీధర్, కనకం కుమార్, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విండో పాలకవర్గం... పాత సొసైటీలకు యూరియాను సరఫరా చేయాలి

**అనుమతి పేరుతో ఇబ్బంది పెట్టొద్దు**

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి తో పాటు పాలకవర్గం మండలంలోని చివరి గ్రామాలు చల్లూరు పాత విండో సొసైటీ పరిధిలోని రైతుల సౌలభ్యం కోసం అనుమతి పేరుతో నిరాకరించకుండా వెంటనే యూరియాను సరఫరా చేయాలని మాజీ విండో చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ఎనగంటి విజయ - శ్రీనివాస్, సామాజికవేత్త రైతు పక్షపాతి ముదిగంటి రఘునాథ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి లు కోరారు. ఈ సందర్భంగా వారు ప్రభాత వార్త తో మాట్లాడుతూ ప్రస్తుతం నిల్వ చేస్తున్న గోడౌన్ కు చల్లూరుతో పాటు గంగారం, మామిడాల పల్లి గ్రామాలకు సుమారు 14 కిలోమీటర్ల దూరమున్నందున రైతులు వ్యయ ప్రయాసలకు గురై అవకాశమున్నదని వివరించారు. గతములో పని చేసిన సొసైటీలు రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పాత సొసైటీలకు ఏ అనుమతి లేకుండా ఎరువులు సరాఫరా చేసే వారమని తెలిపారు.

### అధికారులతో మాట్లాడాలి

యూరియా సరఫరా కోసం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో జిల్లా వ్యవసాయాధికారి తో పాటు అవసరమైతే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పాత సొసైటీలకు యూరియా సరాఫరా కు చర్యలు తీసుకోవాలని చైర్మన్ తో పాటు పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు. దీని పై విండో చైర్మన్ భాస్కర్ రెడ్డిని వివరణ కోరగా ప్రస్తుత మేము ఆ సొసైటికి పంపడానికి సిద్ధంగానే ఉన్నాము కానీ వర్షాలకు నీరు కారుతుందని ఆపామని, అంతటితో ఆగకుండా అద్దె గది కోసం వెతుకుతున్నామని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**డాక్టర్ స్నిగ్ధ**

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పల్లె దవఖాన డాక్టర్ స్నిగ్ధ అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులోని పల్లెలో మిడిదొడ్డి సమ్మయ్య అనే వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ రావడంతో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీలోని పలువురికి పరీక్షలు నిర్వహించారు. డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి అనుమానం ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని సూచించారు. దోమలు ప్రబలకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పలుచోట్ల యాంటీ లార్వా స్ప్రే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పి.హెచ్.సి హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ సత్యం, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా మున్నూరు కాపులను గెలిపించుకోవాలి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకతీతంగా మున్నూరు కాపు కుల సోదరులను గెలిపించుకోవాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో దుబ్బ మల్లన్న దేవస్థానం ఆవరణలో మున్నూరు కాపు కుల బంధువుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొనగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏబూసి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తోట లక్ష్మణ్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల రాజేందర్ లను ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల బాంధవులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు పొనగంటి సంపత్, నాయకులు ఆకుల రాజేందర్ పటేల్, పొనగంటి సారంగం, కాసర్ల రాములు, మర్రి అవినాష్, పంతాటి రవీందర్, మర్రి తిరుపతి, పొనగంటి రవీందర్, పొనగంటి శ్రీధర్, చంద మహేందర్, ఆకుల పోశయ్య, పూరెల్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టులే

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం విరోచితంగా పోరాడింది కమ్యూనిస్టులేనని తెలిపారు. కాంగ్రెస్ కంటే ముందుగానే దేశానికి స్వరాజ్యం కావాలని, బ్రిటిష్ రాజ్యం పోవాలని డిమాండ్ చేసింది కమ్యూనిస్టులేనని తెలిపారు. భారత రాజకీయాలలో కమ్యూనిస్టులు లేని చరిత్ర లేదన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఆ పోరాటంలో పేద ప్రజలకు దున్నేవానికి భూమి అంటూ 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని గుర్తు చేశారు. నీతికి, నిజాయితీకి మారుపేరు కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో సిపిఎం పాత్ర గణనీయమన్నారు. మతం పేరుతో, కులం పేరుతో దేశంలో విద్వేషాలను వైశ్యామ్యాలను బిజెపి పెంచి పోషిస్తున్నది అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు, దారిద్రం, పేదరికం, నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జిల్లా కమిటి సభ్యులు శీలం అశోక్, కొప్పుల శంకర్, సమ్మయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం

**మోడీ ప్రభుత్వ అభివృద్ధి, పథకాల పై అవగాహన**

**జిల్లా బిజెపి అధ్యక్షుడు**

**వీణవంక, ప్రభాత వార్త:**



మోడీ ప్రభుత్వ అభివృద్ధి, పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యమైందని జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి అన్నారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈనెల 3,4 తేదిలలో కరీంనగర్ జిల్లాలో తలపెట్టిన ప్రతి ఇంటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా ఆదివారం వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో ఘర్ ఘర్ బిజెపి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కార్యక్రమంను ప్రతి బూత్ అధ్యక్షుడు ఇంటింటికి తీసుకెళ్లాలని నిర్ణయించిందన్నారు. మోదీ పాలనలో సాధించిన ప్రగతి, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఇంటింటికి బిజెపి ముఖ్య ఉద్దేశమన్నారు. బిజెపి ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ విస్తృత కార్యక్రమమని, ఇది కేవలం ఓ ప్రచార కార్యక్రమం కాదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని సంసిద్ధం చేయడానికి చేపట్టిన కార్యచరణ అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేసిందో, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తుందని, ఈ వివరాలన్నింటిని ప్రజలకు తెలియజేస్తామన్నారు. బిసి లకు సంబంధించి 42 శాతం రిజర్వేషన్లు బిసిలకే ఇవ్వాలని, ముస్లింలను కలిపి బిసిలకు ద్రోహం చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సంపత్ రావు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గణపతి, ఆదిరెడ్డి, నాయకులు పెద్ది మల్లారెడ్డి, ఉడుత కుమార్, భాస్కర్, రవీందర్, నాగరాజు, బూత్ అధ్యక్షుడు ఐలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ అసోసియేషన్ చొరవతో లైబ్రరీ పునః ప్రారంభం

**కమలాపూర్, ప్రభాత వార్త:**



వీణవంక మండలం మర్రిపల్లిగూడెం గ్రామ అభివృద్ధి కోసం ఏర్పాటైన మర్రిపల్లిగూడెం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని లైబ్రరీ పునః ప్రారంభించబడింది. ఈ లైబ్రరీ విద్యార్థులు, ఉద్యోగార్థులకు చదువుకోవడానికి, వారి భవిష్యత్తును మెరుగుపరచుకోవడానికి సహాయపడుతుంది. అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ లైబ్రరీని డిజిటల్ లైబ్రరీగా మార్చాలని యోచిస్తున్నామని, గ్రామ యువత ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా గ్రామంలోని పాఠశాలల అభివృద్ధి, విద్యాభివృద్ధి కోసం కూడా చర్చించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బద్దిపడురు రమేష్, ఎండి. అజ్మత్ పాషా, మాసు చొక్కారావు, హుస్సేన్, రవిందర్, ఐలయ్య, అచ్యుత్, శ్రీనివాస్, రాములు, సంపత్, తదితర సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన దండవెన మధునమ్మ, పానుగంటి కొమురయ్య లు అనారోగ్యంతో మృతి చెందగా మండల బిజెపి నేత ఉడుత కుమార్ మృతుల కుటుంబాలను పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపాడు. కాగా దండవెన మధునమ్మ కుటుంబానికి రెండు వేలు ఆర్థిక సహాయం, కొమురయ్య కుటుంబానికి బియ్యం అందజేశాడు. ఆయన వెంట తిప్పని సమ్మయ్య తో తదితరులు ఉన్నారు.

# దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది

◊రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్

శంకరపట్నం, ప్రభాతవార్త:

దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి ఆయన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పట్టిందని ఆరోపించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు, ముఖ్యంగా నిరుపేదలకు మేలు జరగాలనే తలంపుతో కాంగ్రెస్ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని ఆయన చెప్పారు. అందులో భాగంగానే సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో దొడ్డు బియ్యంతో రీసైకిలింగ్



దందా జోరుగా సాగిందని, తినలేని పరిస్థితుల్లో కోళ్ల దాణా కింద దొడ్డు బియ్యం అమ్ముకున్న పరిస్థితులు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కడుపు నింపేలా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న దని మంత్రి వివరించారు. జిల్లాఇన్చార్జ్ మంత్రి, తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో రెండు కోట్ల 81 లక్ష మందికి దొడ్డు బియ్యం అందిస్తే నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం ఎమ్మెల్యేలు దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాన్ని తెలంగాణలో ప్రవేశపెట్టి నేడు మూడు కోట్ల 17 లక్షల మందికి సన్న బియ్యాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ హయంలో అర్హులైన పేదలకు, ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ



పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్అలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజ వాకేడి, తహసిల్దార్ కే సురేఖ, ఎంపీడీవో కృష్ణప్రసాద్, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు మత్స్య గిరీంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గట్టు తిరుపతి, నాయకులు సదానందం, మహమ్మద్ షారుక్, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో స్నేహితుల దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



స్నేహితులతో ఆనందంతో పాటు సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదకు ఆపన్న హస్తంగా స్నేహితులు ఉంటారని, అభివృద్ధికి చేయూతనిచ్చేది స్నేహితులను చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. నేటి పోటీ ప్రపంచంలో సమయభావం వలన చాలామంది స్నేహితులకు దూరమవుతున్నారని తెలిపారు. వారితో సంప్రదింపులను సైతం ఏ రూపంలో కూడా జరపకపోవడం అత్యంత విచారకరమని, ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించి స్నేహానికి మద్దతు తెలిపాలన్నారు. ముఖ్యంగా తరతరాల నుండి వస్తున్నటువంటి స్నేహబంధ వైవిధ్యాన్ని గొప్పతనాన్ని విశిష్టతను ప్రతి ఒక్కరు పాటించడమే కాకుండా స్నేహబంధం లో ఉన్నటువంటి నైతిక విలువలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఒకరికొకరు పరస్పరంగా సహకరించుకొని ఒకరి అభివృద్ధి ఒకరు కోరుకోవాలని సూచించారు. స్నేహితులంటే ఆపదలో ఆదుకునే వారని సుఖసంతోషాలను పంచుకునే వారని, పలు కష్టాలకు పరిష్కారం తెలిపేటటువంటి వారిని గుర్తు చేస్తూ స్నేహానికి ఎటువంటి రూపం లేదని రంగు లేదని, కుల మతాలకతీతంగా స్నేహబంధాలను పెంపొందించుకొని సమాజ అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. వేడుకలలో భాగంగా ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డికి ఫ్రెండ్షిప్ రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింప చేయడమే కాకుండా ఆలోచింప చేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

గ్రంగిపల్లి లో ఇంటింటీ బిజెపి సందేశ పత్రం

కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు

మానకొండూర్, ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని గంగిపల్లి గ్రామంలో ..బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గంగిపల్లి గ్రామంలో కరపత్రాలను ప్రజలకు పంచుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ..ముఖ్య అతిథులుగా కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం గంగిపల్లిలోని పోలింగ్ బూత్ కమిటీలను పరిశీలించారు. రామాలయం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు రంగు భాస్కరాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతి రాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బండ రాజిరెడ్డి బూత్ అధ్యక్షులు రధారపు సాగర్, బుర్ర సంపత్, ఆకుల మధు, రావుల వెంకట రాజం, ముల్కల శ్రీనివాస్, తిక్క దేవేందర్, నాయకులు కనకం నాగయ్య, కాట మొగిలి, కాసిడి రాజు, పిట్టల అంజయ్య, మంత్రి జితేందర్, రాధారపు రాజకుమార్, ఎనగందుల సంపత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలో బిజెపి జెండా ఆవిష్కరణ

**బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగిరేల ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆదివారం 20వ వార్డు సాయి నగర్లో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణలు జరుగుతున్నాయి అన్నారు .సిరిసిల్ల ప్రజలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని, కనీసం వెయ్యి రూపాయలు పుట్టలేని పరిస్థితి. కారణం ప్రస్తుత పాలకులు కేటీఆర్ వైఫల్యం అన్నారు . గత రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి కష్టాలను తెలుసుకోలేని నాయకుడు కేటీఆర్ అని అన్నారు. బిజెపి ఎంపీ బండి సంజయ్ ప్రజలతో మమతమైతే ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు చొక్కి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కరీంనగర్ వార్త

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పరిపాలన కొనసాగుతుందని పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కరీంనగర్ కార్పోరేషన్ లోని ఎనిమిదో డివిజన్ అలుగునూరులో పలువురి లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజ చేసి ముగ్గుపోసే కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బి. ఆర్. ఎస్ పాలనలో నిరుపేదలు విసిగి వేసారి పోయారని, ప్రతి గ్రామంలోని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఇందిరమ్మ పేరును రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలబెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలి గౌడ్, డివిజన్ అధ్యక్షులు తమ్మినవేని రమేష్ యాదవ్, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్రావు, జాప ప్రశాంత్రెడ్డి, కంది అశోక్ రెడ్డి, కాల్వ మల్లేశం, చిందం కిష్టయ్య, పురంశెట్టి అనోహర్, దాసం నాగేందర్, ఐతం మహేష్, మహేష్ యాదవ్, సిరిసిల్ల బాలయ్య, కాత కొమురయ్య, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు లంక అరుణ-కొమురయ్య, సిల్ల శ్యామల-హరీష్, తాటిపెల్లి శంకరయ్య, కాత లావణ్య-రాయమల్లు, సిల్ల లావణ్య -రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మహిళను కాపాడిన హోంగార్డు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




గన్నేరువరం మండలం, చిమలకుంటపల్లికి చెందిన మమ్ముత్ ఫౌజియా (25) కుటుంబ సమస్యల కారణంగా, కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ లో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా, విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఆమెను రక్షించారు. లేక్ ఔట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎం.ఎ. హఫీజ్ బేగ్ వెంటనే అప్రమత్తమయ్యారు. ఆత్మహత్యాయత్నం చేయబోతున్న ఆమెను గుర్తించి, వెంటనే ఆమె దగ్గరికి వెళ్లి సముదాయించి, ఆ ప్రయత్నం నుంచి విరమింపజేశారు. అనంతరం ఆమెను సురక్షితంగా లేక్ పోలీస్ ఔట్ పోస్ట్ కు తరలించి, ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు చేరుకున్న తర్వాత, వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆపదలో ఉన్న మహిళను కాపాడిన హోంగార్డుల ధైర్యసాహసాలను ఉన్నతాధికారులు అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

### నూకల వెంకట్ నారాయణ రెడ్డి

*చిట్యాల రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త*: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల వెంకట్ నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి బీజేపీ ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా గ్రామంలోని జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గత పదకొండేళ్లుగా ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు



సంబంధించిన ప్రచార కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత సుపరిపాలనే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని, ఆయన నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో గణనీయమైన ప్రగతి చాటుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు అధిక నిధులు మంజూరు చేసిన ఘనత కూడా నరేంద్ర మోడీదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలోని సీసీ రోడ్డు, మురుగు కాలువల నిర్మాణం, ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, పల్లెప్రకృతి వనం, వైకుంఠదామం తదితర అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయని గుర్తుచేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పీకే వెంకన్న, ప్రధానకార్యదర్శులు వున్న విష్ణు, గరిషె నరేష్, నాయకులు పీకే మహేష్, గంట మల్లేష్, శివకోటి ప్రవీణ్, ఆకుల వెంకన్న, నీల నరసింహా, మైళ్ల పరమేష్, బత్తుల ప్రభాకర్, పెద్దబోయిన అశోక్, మల్లెబోయిన సతీష్, పీకే నరేష్, పీకే యాదయ్య, పీకే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలల్లోనే వ్యాధి నిరోధక శక్తి!!

*చిట్యాల రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త*: తల్లిపాలల్లోనే వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని వెలిమినేడు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా చిట్యాల మండలంలోని పేరేపల్లి, పిట్టంపల్లి, బొంగోనిచెర్వు, ఏపూర్, ఆరెగూడెం గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో తల్లులు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. పేరేపల్లి, బొంగోని చెర్వులో జరిగిన కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తప్పనిసరిగా తాగించాలని, అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. శిశువుకు మాంసకృత్తులు, కొవ్వులు, పిండి పదార్థాలు, ద్రవాలన్నీ తల్లి ముర్రుపాల ద్వారానే అందుతాయని తెలిపారు.



మొదటి ఆరు నెలలు తల్లిపాలే బిడ్డకు అమృతాహారంగా ఉపయోగపడతాయని, శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధులు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని, ఈపాలు అమృతంతో సమానం అని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను బాలింతలు గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్లు కోరారు. అంగన్వాడీ ద్వారా ప్రభుత్వం అందించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను వివిధ ఆకృతులలో ప్రదర్శించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైద్యురాలు పి.లక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు సింగిరెడ్డి పరమేశ్వరి, నీల సైదమ్మ, యాదమ్మ, ధనలక్ష్మి, హంసమ్మ, నవనీత, కవిత, పద్మ, ఏఎన్ఎంలు సరస్వతి, సాయివాణి, పార్వతి, అండాలు, శాంతి, మల్లమ్మ, పంచాయతీ కార్యదర్శులు మల్లేష్, అహల్య ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్ గౌడ్, చెరుకు పాండు, ఉపాధ్యాయులు జయంతి మాల, అరుణ, లావణ్య, చేపూరి దయాకర్, సత్యపాల్, ఆశా కార్యకర్తలు ఆమని, స్వప్న, జ్యోతి, యాదమ్మ, వాణి, చంద్రకళ, అరుణ, స్వాతి, ఆయాలు గంగదేవమ్మ, ముత్తమ్మ, జ్యోతి

## రేణుక ఎల్లమ్మ దర్శనానికి ఒక్కరోజు ఆటో సౌకర్యం

*ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 3*



శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం శ్రావణ మంగళవారం రోజు ఉదయం 6:30 నుండి సాయంకాలం 6 గంటల వరకు భక్తులకు ఉచిత ఆటో సౌకర్యము ఉన్నది రేణుక ఎల్లమ్మ దేవాలయానికి వచ్చిన భక్తులని వారి వారి బజారుకు దగ్గరలో ఉచితంగా వాహన సౌకర్యం ఉంటుంది కాళికామాత వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మదేవర రవిశంకర్, డి కొండ ప్రకాష్ కొండేటి శ్రీనివాస్ మార్తా నాగయ్య వేణుమాధవ్ అంబేద్కర్ దాసరి రామచంద్రయ్య ఉయ్యాల శ్రీను కనకయ్య ఊరు శ్రీనివాస్ సంపత్, విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి భజన బృందం ఆధ్వర్యంలో ఉచిత ఆటో సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది భక్తులు ఉపయోగించగలరని మనవి.

## దాతృత్వం చాటుకున్న చిననాటి మిత్రులు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త*

చిన్ననాటి మిత్రుడికి తమవంతు ఆర్థిక సహాయం చేసి అదుకోవాలన్న లక్ష్యంతో మేమున్నామంటూ జనగాం గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. జనగాం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2000 పదో తరగతి పూర్వ విద్యార్థి అయిన సయ్యద్ హుస్సేన్ ఇటీవల మృతి చెందాడు. నాటి పూర్వ విద్యార్థులు తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.30 వేల నగదును మృతుని కుటుంబానికి అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

## బిసిలను చైతన్యం చేయడమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి లక్ష్యం



*చౌటుప్పల్, ఆగస్టు 3 ప్రభాతవార్త*

బిసిలను చైతన్యం చేయడమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి లక్ష్యమని సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, గట్టుప్పల్, మునుగోడు మండలాల్లో ఆదివారం బిసిలను చూతన్యవంతులను చేయడం కోసం రెండో విడత జెండావిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగరావు ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన బిసిలను సంఘటితం చేస్తూ అధికారమే లక్ష్యంగా నిర్వహించే ఉద్యమాలకు సమాయత్తం చేయడం జరుగుతుందన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా బిసిలు సంఘటితంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సుర్వి యాదయ్యగౌడ్, బాతరాజు యాదగిరి, కోడెం రాములు, కొయ్యడ సురేష్, జెల్లా లక్ష్మీనారాయణ, ఉప్పల వెంకటేశం, శికిలమెట్ల ప్రభాకర్, కొప్పు రామకృష్ణ, బైరెని నరేందర్, రాసమల్ల సంపత్, సంజయ్, బద్దం సాయికిరణ్ తదితరులున్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల పట్ల ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం!! నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు మర్రి రమేష్

*చిట్యాల రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త*: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ ఈజీఎస్) లో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల పట్ల తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయాలపై ఆ సంఘం నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు మర్రి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో అమలైన సర్క్యులర్ నెం. 4779 రద్దు చేయాలని అధికారులకు సూచించడంతో, అన్యాయంగా తొలగించిన అసిస్టెంట్లకు తిరిగి న్యాయం జరగనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించడం, బదిలీలకు అనుమతి, వ్యత్యాసం లేకుండా అందరికీ సమాన జీతాలు ఇవ్వాలని సూచించడం ఆనందదాయకమన్నారు. విధి నిర్వహణలో మృతిచెందిన వారికి ఎక్స్‌గ్రేషియా రూ. 2 లక్షల నుంచి రూ. 10లక్షల వరకు పెంపు, ఉపాధి కూలీల హాజరు నమోదు కోసం ట్యాబ్‌లు లేదా మొబైల్ ఫోన్ల మంజూరు, ఫిక్స్‌డ్ టెన్యూర్ ఎంప్లాయీ (ఎఫ్టీఈ) గుర్తింపు వంటి అంశాలు మంత్రివర్గ స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన డాక్టర్ సంజీవరెడ్డి, ఎర్రగాని నాగన్న గౌడ్ తదితరుల సేవలను ప్రశంసించారు. ప్రజల పక్షాన నిలబడి శ్రమజీవుల సమస్యలపై తీర్మానాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## ఇల్లెందుల సంతోష్ కు ఫార్మసీలో డాక్టరేట్

*కట్టంగూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త*

కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన ఇల్లెందుల సంతోష్ కు జైపూర్ లోని శ్యామ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ శైలేష్ శర్మ పర్యవేక్షణలో వైరస్, క్యాన్సర్ నిరోధక ఔషధాల నిర్ధారణ పై చేసిన పరిశోధనకు డాక్టరేట్ దక్కింది. సంతోష్ తన ప్రాథమిక విద్య కట్టంగూర్ మండల కేంద్రంలో పూర్తి చేశాడు. ప్రస్తుతం హైదరాబాదులోని ప్రముఖ ఫార్మసీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. సంతోష్ కు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల యాజమాన్యం, బంధు మిత్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## బిజెపితోనే గ్రామీణ వికాసం సాధ్యం

*కట్టంగూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త*

గామీణ వికాసం బీజేపీతోనే సాధ్యమవుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, కట్టంగూర్ మండలం ప్రధాన కార్యదర్శి బసవోజు వినోద్, ఐతగోని శివగౌడ్, ఉపాధ్యక్షులు చెరుకు నాగరాజు, బూత్ అధ్యక్షులు అంతటి రాజు, సుంకరబోయిన నవీన్, బిజెపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తు చేసుకోవాలి

*అనంతగిరి ఆగస్టు 03 ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు వంగవీటి శ్రీనివాసరావు తెలిపారు. ఎన్ఎఫ్బిఎస్ పథకము క్రింద దరఖాస్తు చేసుకునే వారు 18నుండి 59 లోపు వయస్సు కలిగి ఉండి 04 తారీఖు డిసెంబర్ 2017 తర్వాత భర్త మరణించిన స్త్రీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 20 వేల నగదు జమచేస్తారని తెలిపారు.అర్హులైన వారు లబ్ది పొందాలి అనుకుంటే,ప్యామిలీ మెంబర్ సర్టిఫికెట్,కులం సర్టిఫికెట్స్ భర్త మరణ ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,బ్యాంకు అకౌంట్ జిరాక్స్,ఏపీఎం వద్దనుండి ఎన్ఓసి నోటరీ,పాస్ ఫోటోలను స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో జతపరచి ధరఖాస్తును ఇవ్వాలని వంగవీటి శ్రీనివాసరావు అన్నారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై సూర్యాపేట జిల్లా కలెక్టర్ స్పందించి అన్ని మండలాల తాసిల్దారులకు ఉత్తర్వులు జారీ చేయాలని ఈ సందర్భంగా కోరారు

## చందూరు ముదిరాజ్‌ల సమావేశం

*చందూరు,3ఆగస్టు,ప్రభాతవార్త:*

చందూరు ముదిరాజ్‌ల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం,యూత్ సంఘాలకు ఎన్నిక నిర్వహించారు.చందూరు మున్సిపల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా కారింగు యాదయ్య,ప్రధాన కార్యదర్శిగా గండూరి నగేష్,ఉపాధ్యక్షుడిగా బొమ్మకంటి మల్లేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా యూత్ అధ్యక్షునిగా సంగెపు వినయ్,ప్రధాన కార్యదర్శిగా సోమ రవికుమార్,ఉపాధ్యక్షుడుగా గండూరి శివను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ముదిరాజ్‌ల కుల దైవం పెద్దమ్మతల్లి గుడి నిర్మాణకమిటీ అధ్యక్షుడిగా నక్కపోతు సురేష్,ప్రధాన కార్యదర్శిగా దొంతరబోయిన మహేష్, కోశాధికారిగా బొమ్మరగొని సైదులును ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ కార్యక్రమంలో గండూరి జనార్ధన్,గంట యాదయ్య,కారింగు వెంకన్న,అంజయ్య,సంగేపు రామ్,తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు సుదీర్ఘ పోరాటంతోనే మంచినీటి శుద్ధి కేంద్రం నిర్మాణం

**నిర్మాణ పనులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలి**
**ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సిఐటియు సుదీర్ఘ పోరాటంతోనే సింగరేణి యాజమాన్యం మంచినీటి శుద్ధి కేంద్రం నిర్మిస్తుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు ఎస్‌సిఇయు)రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు.సింగరేణి ఆర్జీ 1 జిడికె 1వ ఇంక్లయిన్ ఫ్యాన్ హౌస్ వద్ద జరుగుతున్న మంచినీటి శుద్ధి కేంద్రం నిర్మాణం పనులను ఎస్‌సిఇయు నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా రామగుండం ప్రాంతంలోని సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు శుద్ధమైన మంచినీరు అందించాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున పోరాటం చేశామని,ఆ పోరాట ఫలితంగా సింగరేణి యాజమాన్యం 20 కోట్లతో గ్రావిటీ ఫిల్టర్ బెడ్డు నిర్మాణ పనులు చేపట్టిందని తెలిపారు.ఈ పనులు నత్తనడకన సాగుతున్న దృష్ట్యా సింగరేణి యాజమాన్యం యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేసి కార్మికులందరికి



త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు సింగరేణి ఆర్జీ 1 జీఎం లలిత్ కుమార్ దృష్టి సారించాలని కోరారు. త్రాగునీటి సమస్యతోటి సింగరేణి కార్మిక కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలియజేశారు.ఇప్పటికైనా రెండు, మూడు నెలల్లో ఆర్జీ 1 సింగరేణి యాజమాన్యం నిర్మాణ పనులు పూర్తి చేసి త్రాగునీరు అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సిఐటియు కార్మికుల ఆందోళన పోరాటంతో నిర్మాణం అవుతున్న గ్రావిటీ ఫిల్టర్ బెడ్డును మేమే తీసుకొచ్చామని గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు, అటు రాజకీయ నాయకు లు జబ్బలు చర్చుకుంటున్నారని విమర్శించారు. మీరు చేయాల్సి న పనులు చాలా ఉన్నాయని, కార్మికుల సొంత ఇంటి పథకం అమలు కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సింగరేణి కార్మికుల చిరకాల కోరిక సొంతింటి పథకం అమలు చేయకుంటే కార్మిక కుటుంబ సభ్యుల ముందు ముద్దాయిగా నిలబెడతామని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల పోరాటం లేకుండా ఏ ఒక్క హక్కు కూడా రాలేదనేది గుర్తుంచుకోవాలని హితవుపలికారు. గత రెండు, మూడు సంవత్సరాల సిఐటియు పోరాటం కార్మికుల ఆందోళన ఫలితంగానే గ్రావిటీ ఫిల్టర్ బెడ్డు, కార్మికుల కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, ఎస్‌టిపి తదితర అనేక కార్యక్రమాలు సింగరేణి యాజమాన్యం చేపట్టిందని గుర్తుంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ వన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, దాసరి సురేష్, అనబోయిన శంకర్, సానం రవి, ఈద వెంకటేశ్వర్లు, పెరుమళ్ళ శ్రీనివాస్, తిప్పారపు రాజు, జనార్దన్ రెడ్డి, పెద్దపల్లి శశి కుమార్, రాజ్ కుమార్, శివరామకృష్ణ, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## గుర్తింపు సంఘంగా విఫలమైన ఎఐటియుసి

**ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**
**ఐఎన్‌టియుసి కోర్ కమిటీ అత్యవసర సమావేశం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గుర్తింపు సంఘంగా ఎఐటియుసి విఫలమైందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. గోదావరిఖనిలోని సాయిలీలా హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఐఎన్‌టియుసి కోర్ కమిటీ అత్యవసర సమావేశం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి ఎన్నికల్లో ఈసారి ఐఎన్‌టియుసి గెలుపు తథ్యమని, అందుకోసం ఐఎన్‌టియుసిని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎఐటియుసినే చేయిస్తూ ఐఎన్‌టియుసిని విమర్శించడం సిగ్గు చేటన్నారు. జ్యులై 31న వచ్చిన మెడికల్ బోర్డు ఫలితాలు చాలా అన్యాయం, మైనింగ్ స్టాఫ్ అండర్ గ్రౌండ్‌లో అన్‌ఫిట్ అయితే సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వడానికి అగ్రిమెంట్ అయిందంటూ సంబరాలు చేసిన ఎఐటియుసి ఇప్పుడేం సమాధానం చెబుతుందని, ఎఐటియుసి మోసం మరోసారి రుజువైందని అన్నారు. ఇంత వరకు సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్ ఎందుకు పెట్టలేదో ఎఐటియుసి సమాధానం చెప్పాలన్నారు. 40వేల కార్మికుల రక్షణపై ఎఐటియుసికి ఉన్న బాధ్యతకు ఇదే నిదర్శనమని అన్నారు. ఈ సంవత్సరం 35శాతం లాభాల వాటా ఇప్పిస్తామని, ఏది ఏమైనా సొంతింటి కలను నిజం చేసి చూపిస్తామని, పెర్క్స్‌పై ఇన్‌కంట్యాక్స్ తప్పక మాఫీ చేయిస్తామని, మారుపేర్ల మార్పిడికై కృషి చేస్తున్నామని తెలిపారు. అన్ని ఏరియాల్లో ఐఎన్‌టియుసి మెంబర్‌షిప్ కచ్చితంగా చేయాలని అన్నారు. ఈ నెల 11న సింగరేణి పరిరక్షణకై సింగరేణి వ్యాప్త ఆందోళనలకు ఐఎన్‌టియుసి శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలను తెలుసుకోవడానికి త్వరలో సింగరేణి వ్యాప్తంగా యాత్ర చేపట్టనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటి ముఖ్య నాయకులు, అన్ని ఏరియాల ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆసుపత్రిలో ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఆసుపత్రిలో ఆర్జీ 1 ఆధ్వర్యంలో హైదరాబాద్ కేర్ ఆసుపత్రి వారిచే ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యుల కోసం ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అత్యున్నతమైన డాక్టర్ల బృందం కార్డియాలాజిస్ట్, న్యూరోలాజిస్ట్,మెడికల్ గాస్ట్రోలాజిస్ట్, యురోలాజిస్ట్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంకు సుమారు 400 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనారోగ్య సమస్యలకు తగిన ట్రీట్ మెంట్‌తోపాటు మందులు అందజేశారు. అవసరమైన వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూజీఎం ఆంజనేయ ప్రసాద్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, నాయకులు మహేష్, ఎసిఎంఓ డాక్టర్ అంబికా, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పిఓలు శ్రీనివాస్, ఫిరోజ్ ఖాన్, కేర్ హాస్పిటల్స్ వైద్యుల డాక్టర్ ఎఎస్‌వి.నారాయణ రావు, డాక్టర్ ఎంపివి.సుమన్, డాక్టర్ ఎస్.జగదీశ్వర్, డాక్టర్ ఎన్.భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

## మృతి చెందిన కార్మికునికి ఆర్థిక సాయం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి మృతిచెందిన సుల్తానాబాద్ మున్సిపల్ సఫాయి కార్మికుడు మామిడిపల్లి ప్రవీణ్ కు ఆదివారం తన తోటి సుల్తానాబాద్ మున్సిపల్ సిబ్బంది 20 వేల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సానిటైజర్ సిబ్బంది న్యాతరీ రాజు, శ్రీనివాస్ ,లక్ష్మణ్ ,సురేష్, నర్సింగ్ ,సుమన్, తోటి మున్సిపల్ సిబ్బంది పలువుర పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశంలో చిక్కుకున్న రామగుండానికి చెందిన మహిళ

**వ్యాళ్ల హరీష్ రెడ్డి చొరవతో కేటీఆర్ సహకారంతో తిరిగి ఇండియాకు వచ్చిన ముస్లిం మహిళ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం నియోజక వర్గంలో ఉపాధి దొరకక బతుకు దెరువు కొరకు గల్ఫ్ దేశానికి వెళ్లిన రామగుండం నియోజకవర్గం గోదావరిఖనికి చెందిన ముస్లిం మహిళ అక్కడ చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. పరాయి దేశాలలో చిక్కుకుని బాధపడుతున్న అనేక మందిని కాపాడి క్షేమంగా తీసుకొని వచ్చి ఇంటికి చేర్చినా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దృష్టికి ట్విట్టర్ ద్వారా తీసుకువెళ్ళి మహిళను కాపాడటంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వాళ్ల హరీష్ రెడ్డి సహాయం చేశారు. ఈ సందర్భంగా శనివారం బాధితురాలు ఇండియాకు వచ్చిరాగానే తెలంగాణ భవన్‌కు చేరుకుని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీని కలిసి ధన్యవాదాలు తెలిపారు. సహాయం చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బాధితురాలి వెంట మాజీ కో అప్షన్ మెంబర్ తస్నిం బాను జాహిద్ పాషా, సిగిరి రాము, యాకుబ్ తదితరులున్నారు.

## పేద యువతి వివాహానికి పుస్తె, మట్టెల అందజేత

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మండలం కురుమపల్లికి చెందిన కత్తెరమల్ల శాంతి కుమార్, సిర్పూర్ కాగజ్ నగర్‌కు చెందిన జూపాక లక్ష్మీ ప్రసన్నతో ఆదివారం దేవునిపల్లి లక్ష్మీ నరసింహ ఆలయంలో వివాహం జరిగింది. లక్ష్మీ ప్రసన్న కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉండటంతో వారి పరిస్థితిని గురించి స్థానికులు పెద్దపల్లికి చెందిన అడ్వకేట్ నవీన్ బాబుకు వివరించారు. స్పందించిన నవీన్ దంపతులు అమ్మాయికి పుస్తెమెట్టెలు అందచేసి తమ ఊదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుర్రాల లక్ష్మణ్, మేర్గువేన ఓదెలు, చిప్ప శ్రీనివాస్, బీటి అశోక్, పంగ మల్లయ్య, కల్వల రమేష్, సందవేన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వినూత్నంగా బైక్ ర్యాలీ పొట్యాల నుండి అంతర్గం వరకు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహా హర కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభకు అంతర్గ మండలం పొట్యాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదలాపురం వెంకటేష్, వినూత్నంగా స్థానిక ఎమ్మెల్యే ఫోటోలతో ఉన్న టీ షర్ట్ లు ధరించి సుమారు 200 మందితో డీజే సౌండ్లతో, కాంగ్రెస్ పార్టీ నిన్ను నినాదాలతో భారీ ర్యాలీగా సభ వద్దకు తరలివచ్చారు. ఈ ర్యాలీని చూసి పలువురు ఆశ్చర్యపోయారు. ఎమ్మెల్యే సైతం ఆశ్చర్యానికి గురై వెంకటేష్ ని అభినందించారు.

## ఢిల్లీలో జరుగుతున్న కాంగ్రెస్ సమావేశానికి జగిత్యాల న్యాయవాదులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



న్యూ ఢిల్లీ లో విగ్యాన్ భవన్ లో భారతదేశం లో రాజ్యాంగం పై జరుగుతున్నా దాడి రాజ్యాంగ సవాళ్లు మరియు దృక్పధం వాటి ప్రయత్నం గురించి దేశ రాజ్యాంగం కాపాడుకో నే భాద్యత న్యాయవాదులు భాద్యత అని ఇట్టి కార్యక్రమం న్ని నిర్వహించారు.. ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ దేశంలో ఉన్న కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు మరియు దేశంలో ఉన్న అన్ని లీగల్ సెల్ ల కాంగ్రెస్ ముఖ్య న్యాయకులు మరియు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సెంట్రల్ లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ సింగ్వి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జగిత్యాల నుండి న్యాయవాదులు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమని కి కాంగ్రెస్ పెసిడెంట్ మల్లికార్జున ఖర్గ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధి , ప్రియాంక గాంధీ,, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ స్టేట్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ , స్టేట్ కన్వీనర్ ఎస్పీ సుబ్రహ్మణ్యం,జగిత్యాల జిల్లా చైర్మన్ మొహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు అధ్యాపకులు డాక్టర్ ప్రమోద్ కుమార్ కు సి నారాయణ రెడ్డి సాహితీ పురస్కారం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మహాకవి డాక్టర్ సి నారాయణ రెడ్డి కళా పీఠం హైదరాబాద్ వారు తెలంగాణ భాషా సాంస్కృతిక సంస్థ సౌజన్యంతో హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు కవి, విమర్శకులు డాక్టర్ తత్త్వాది ప్రమోద కుమార్ కు సి.నా.రె సాహిత్య పురస్కారం అందజేశారు. తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిద్ధారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మరియు నేటి నిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు అతిథులుగా హాజరయ్యారు.పరిశోధన, విమర్శ, మరియు అనువాద కథా సాహిత్యంలో ప్రమోద కుమార్ చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధ్యక్షులు రాములు మరియు నిర్వాహకులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య గారు పేర్కొన్నారు శాలువా మెమెంటో మరియు సర్టిఫికెట్ తో పాటు నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రమోద కుమార్ మాట్లాడుతూ నారాయణ రెడ్డి సాహిత్యం, కవిత్వం లోని పద ప్రయోగాలు మొదలైనవి సాహిత్యాభిలాష ను పెంపొందించాయని మహాకవి పేరుతో ఏర్పాటు చేసిన అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా గర్వంగా ఉందని అన్నారు. గౌరవనీయమైన ఈ అవార్డు ప్రమోద్ కుమార్ పొందడం సముచితం అంటూ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రామకృష్ణ గారు కళాశాల అధ్యాపకులు సంగీతా రాణి నీరజ డాక్టర్ వరప్రసాద్ చంద్రయ్య సుజాత డాక్టర్ వాసవి డాక్టర్ జమున రహీం మల్లికార్జున్ తదితరులు అభినందించారు

## మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణ రూబీ ఫంక్షన్ హాల్ లో సేవా మ్యూచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ కరీంనగర్ వారి 9వ వార్షిక రెప్రజెంటేటివ్ జనరల్ బాడీ సమావేశం 2025 లో ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,ఎమ్మెల్సీ ఎల్ రమణ ఈ కార్యక్రమంలో సదర్ అబ్దుల్ భారీ,నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,రియాజ్ ఖాన్, యూనిస్ నదీం,షోయబ్ ఉల్ హక్,మైనార్టీ నాయకులు,సేవా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని రంగపేట గ్రామ సరిహద్దులో ప్రధాన రహదారిపై ఆగి ఉన్న టిప్పర్ ను వెనక భాగంలో బైక్ ఢీకొన్న సంఘటనలో మద్దికుంట గ్రామానికి చెందిన కెక్కెర్ల సురేష్ (30) అనే యువకుడు మృతి చెందినట్లు మానకొండూరు సిఐ సంజీవ్ ఆదివారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మద్దికుంట గ్రామానికి చెందిన కెక్కెర్ల సురేష్ అనే యువకుడు కరీంనగర్ లోని వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ లో పనీ చేస్తున్నాడు. ప్రతిరోజు లాగే కరీంనగర్లో పని ముగించుకొని శనివారం రాత్రి తన స్వగ్రామమైన మద్దికుంట గ్రామానికి తన బైక్ పై సురేష్ వెళుతుండగా, రంగ పేట పోచంపల్లి గ్రామ సరిహద్దులో గల ప్రధాన రహదారిపై టిప్పర్ నిలిపివేయడంతో రాత్రి వేళలో సరిగా టిప్పర్ కనిపించగా వెనక భాగంలో నుండి బైక్ ఢీకొన్నగా సురేష్ కు తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన సురేష్ ను కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. సురేష్ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు మృతుని భార్య ప్రియాంక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మృతుడికి నాలుగు సంవత్సరాల పాప ఉంది.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న డీసీఎం పట్టివేత

ప్రభాతవార్త:ఏటూర్ నాగారం ఆగస్ట్ 3:

అక్రమ ధనార్జనే ధ్యేయంగా, ఏ లాంటి అనుమతులు లేకుండా అక్రమంగా జంపన్న వాగు నుండి ఇసుకను డీసీఎం ద్వారా అక్రమరవాణా చేస్తూ పోలీసులకు చిక్కిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇసుకఅక్రమంగా తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం ఉదయం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా , టీజీ 12 ఆర్ 4838 నెంబర్ గల డీసీఎం వాహనం ఇసుకను అక్రమంగా తరలిస్తుండడంతో పట్టుకొని వాహన డ్రైవర్ ఎండి జహీర్ s/o వహీద్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పట్టుకున్న వాహనాన్ని వే బ్రిడ్జి ద్వారా తూకం వేయించగా డీసీఎం లో 14 టన్నుల ఇసుక ఉందని దాని విలువ సుమారు 6000 రూపాయలు ఉంటుందని ఎస్సై తెలిపారు. గత కొంతకాలంగాజంపన్న వాగు నుంచి ఇసుకను అక్రమంగా రాత్రివేళల కూలీల ద్వారా డీసీఎం లోకి లోడింగ్ చేసి జహీర్ మరియు అతని బంధు అయినా సద్దాం హుస్సేన్ తో కలిసి హనుమకొండకు తరలించి లాభాలు గడుస్తున్నారన్నారు.. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఏ లాంటి అక్రమాలకు పాల్పడిన సహించే ది లేదని ,అక్రమార్కుల గురించి పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా ప్రజలకు సూచించారు.

# చొప్పదండి వార్త



## 5 న మల్యాలలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోదారుల సమస్యలు ఫిర్యాదుల పై మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల సబ్ డివిజన్ ఆవరణలో ఈనెల 5న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక జరుగుతుందని మల్యాల విద్యుత్ ఏడి రంగు మహేందర్ తెలిపారు, ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 వరకు జరిగే లోకల్ కోర్టు లో సబ్ డివిజన్ పరిధిలోని మల్యాల రామన్నపేట కొడిమ్యాల కోడూరు సెక్షన్ సంబంధించిన విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సంబందించిన ఫిర్యాదులు సమస్యలను పరిష్కారానికి వేదికలో పాల్గొనాలని కోరారు, సిజిఆర్ఎఫ్ లోకల్ కోర్టుకు చైర్మన్ నారాయణ ,సాంకేతిక సభ్యులు రామకృష్ణ ,కిషన్ రాజా గౌడ్ హాజరవుతారనిఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడి మహేందర్ కోరారు.

## రాష్ట్రంలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

మల్యాల, ప్రభాతవార్త:

రాష్ట్రంలో బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమని , త్వరలో జరగబోయే స్థానిక సంస్థలలో బిజెపికి మద్దతునిచ్చి అన్ని స్థానాల్లో బిజెపి ఆధిక్యం నిలిచి విజయం సాధించాలని మల్యాల మండల బిజెపి అధ్యక్షులు మల్లేశం కోరారు, ఆదివారం మల్యాల మండలం తాటిపల్లి లో గడపగడపకు బిజెపి శ్రేణులు వెళ్లి కేంద్రంలో నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, కరపత్రాలు స్టిక్కర్లను పంపిణీ చేశారు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందాలంటే కేవలం బిజెపితోనే సాధ్యమని, బిజెపి అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో నంబర్ వన్ గా నిలుస్తుందని వారు పేర్కొన్నారు, బిజెపికి మద్దతు ఇచ్చేవారు 9240015366 నెంబర్కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు, కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు, నరసింహ చారి, భూమేశ్వర్, రాజశేఖర్, సందీప్, గ ్గగస్వామి, శ్రీకాంత్ ,రాజేందర్, అనిల్ వర్షిత్ ,దినేష్, రాజు పాల్గొన్నారు,

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదివారం భూమి పూజ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజా సమస్యలపై ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిజ్జారపు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# మహా గర్జన సభ విజయవంతం చెయ్యాలి

## మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాదిగ

రుద్రంగి ప్రభాతవార్త:

మహా గర్జన సభకు హాజరై విజయవంతం చెయ్యాలి. రుద్రంగి మండల కేంద్రంలోని ఆదివారం సమావేశంలో చేయూత పెన్షన్ల దారులు వృద్ధులు, వికలాంగులు, వితంతువుల, బీడీ కార్మికుల, నేత కార్మికులు, గీత కార్మికుల పాల్గొన్నారు.రుద్రంగి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాదిగ మాట్లాడుతూఆగస్టు 13 నాడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగు వికలాంగుల , చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సభకు హాజరై విజయవంతం చెయ్యాలని విజ్ఞప్తి చెయ్యడం జరిగింది.ఈ సభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ దారుల 2000 నుంచి 4000, వికలాంగులకు 4000 నుంచి 6000, కండరాల క్షీ ణించిన వారికి 15000 రూపాయలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చెయ్యడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఉన్న 45 లక్షల పెన్షన్ దారులు ప్రభుత్వంపై తిరుగుబాటు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు



ఆవు నూరి ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఎలగందుల బిక్షపతి,చందుర్తి మండల అధ్యక్షుడు తర్రె శంకరయ్య మాదిగ, తర్రె మునీందర్, రోమల గంగారెడ్డి, గాసికంటి గంగరాజం, దర్శనపు గంగాధర్, తర్రె లింగం, దయ్యాల కమలాకర్, సింగరపు గంగరాజం, ఒడ్యారపు రమేష్ ప్రసాద్ గంగాధర్ , నారాయణ సంజయ్, నర్సయ్య, రంజాన్, సలీం, నాజియా, వృద్ధులు, వితంతులు, వికలాంగులు, చేయూత పింఛన్దారులు బీడి కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ వార్త



## కొత్త భవనం నిర్మాణం లేదు! ప్రమాదం తెచ్చిపెట్టారు

ప్రభాతవార్త కోనరావుపేట:



కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా తయారైంది ఇక్కడి పరిస్థితి. కోనరావుపేట మండలం శివంగళ పల్లి గ్రామంలో రెండేళ్ల క్రితం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలు మంజూరయ్యాయి. దీంతో పాత గ్రామ పంచాయతీ భవనం ఎదుట ఇలా గుంతలు తీసి వదిలేశారు. దీంతో కార్యాల యానికి విధులు నిర్వహించటానికి వచ్చే పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో పాటు సమస్యలు విన్నవించడానికి వస్తున్న ప్రజలు గుంతల పక్కనే ఇరుకు స్థలం నుంచి ప్రమాదకర స్థితిలో రాకపోకలు సాగిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన నూతన భవన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవా లని గ్రామస్తులు కోరుతున్నారు.

## పేద ప్రజలకు వరం సీఎం సహాయ నిధి

ప్రభాతవార్త కోనరావుపేట:



పేద ప్రజలకు వరం సీఎం సహాయనిధి అని కాంగ్రెస్ నాయకులు జక్రీగా వెంకటేష్ అన్నారు ఆదివారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు గ్రామానికి చెందిన ఇమ్మిడి శెట్టి స్వాతికి రూ.57,500. మంతెన పద్మకు 27,500. అనుముల స్వరూప కు .17వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలు ఖరీదైన వైద్యం చేయించు కొన్న లబ్ధిదారులకు ప్రభుత్వం భరోసాగా ప్రభుత్వం సీఎం సహాయ నిధినిఅందజేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు నాలుక వేణు, బూత్ అధ్యక్షులు పారి పెల్లి శ్రీనివాసరెడ్డి, మంతెన రవి, పల్లం లింగయ్య, కుమ్మరి రవి, కుమ్మరి మల్లయ్య, కదిరి చిన్న గంగయ్య, కర్నాల గంగయ్య, కామిండ్ల రమేష్, బైరగోని రమేష్, చెరుకు పెల్లి మహిపాల్ రెడ్డి, బైరగోని కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

## కొనరావుపేటలో వాహనాలతనిఖీ.. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండల కేంద్రంలోఆదివారం సాయంత్రం పోలీసులు తనిఖీచేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిం చారు. ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో విస్తృత తనిఖీలు చేప ట్టారు, మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు, ప్రతి ఒక్కరు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల కాగితాలు కలిగి ఉండాలని మైనర్లకు ద్విచక్ర వాహనం ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని అన్నారు ఆయన వెంట సిబ్బంది ఉన్నారు

## జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయండి

చందుర్తి ఆగస్టు 03: ప్రభాతవార్త:

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 5న కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయ సంఘాల పోరాకమిటీ(యూఎస్ పీసీ) నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మందాడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో టిపిటిఎఫ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించేధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని,సీపీఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని, 317 జీఓ వల్ల నష్టపోయి ఉపాధ్యాయులందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలన్నారు. ఉద్యోగవిరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనేచెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య మాట్లాడుతూ కామన్ సీనియారిటీ పద్ధతిలో బిఎడ్,డీఎడ్ చేసిన ఉపాధ్యాయులను పిఎస్ హెచ్ఎంల పోస్టులకు పదోన్నతులు కల్పించాలని, వర్క్ అడ్జస్ట్మెంట్ జి ఓ ను సవరించాలన్నారు. గత సంవత్సర పాఠశాలల స్వావెంజర్స్ జీతాలు మొత్తం చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో మండల బాధ్యులు తాటికొండ సంజీవ్ కుమార్, కొత్తూరి శ్రీధర్, కర్ర శ్రీధర్, పాము వెంకట్, నేదూరి సంజీవ్ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పది,ఇంటర్ అడ్మిషన్స్ గడువు పొడిగింపు

చందుర్తి ఆగస్టు:03 ప్రభాతవార్త:

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవతరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ గడువును ఎలాంటి అపరాధరుసుము లేకుండా ఈ నెల 18వ తేదీ వరకు పొడిగించినట్లు చందుర్తి మండలం ఎన్గల్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ కృష్ణచైతన్య ఆదివారం తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన వారు, గృహిణులు, ఉన్నత చదువులు చదువుకోవాలనుకొనేవారు, మహిళా సంఘాల సభ్యులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9059185173 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## రాజన్న చెంత భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చెంత భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణ మాసం ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. 40వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## చిన్ననాటి మిత్రుడు కుటుంబానికి అండగా నిలిచిన ఎస్ఎస్సి బ్యాచ్

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన దాసరి భూమేష్ (38)అనే యువకుడు గత 20 రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు భూమేష్ కు భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతోవారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈనేపథ్యంలో భూమేష్ చిన్ననాటి మిత్రులు (2002 2003 పదోతరగతి విద్యార్థులు)ఎస్ ఎస్ సి ఫ్రెండ్స్ ఫౌండేషన్ ద్వారా భూమేష్ కుటుంబానికి ఎస్ఐ బి శ్రీనివాస్ చేతుల మీదుగా ఒక లక్ష రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్, 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభూమేశ్ నిరుపేద కుటుంబం కావడంతో ఇంకా ఎవరైనాదాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో 2002 2003 సంవత్సరంపదవ తరగతి విద్యార్థులు పుటుకపు సురేష్, పులి రాజేష్, మీసాల మల్లేశం, సుడిగేపు పరుశరాములు, కోరుట్ల రమేష్, కసోజు గణేష్, గుగ్గిళ్ళ తిరుపతి, నలుమచు రాజు, దేవయ్య, రవి, గంగరాజం తదితరులు పాల్గొన్నారు..

# పెద్దపల్లిలో బ్యాట్మింటన్ ఇండోర్ స్టేడియం : నిర్మాణానికి రూ.2.30 కోట్లు మంజూరు

పెద్దపల్లి ఎమ్మెల్యే
చింతకుంట విజయ రమణారావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**
పెద్దపల్లిలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు ప్రభుత్వం నుండి రూ.2.30 కోట్లు మంజూరు చేయించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు వెల్లడించారు. ఆదివారం పెద్దపల్లి విలేకరులకు జీవో కాపీని విడుదల చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం గతంలో


అసంపూర్తిగా నిర్మించబడిన స్ట్రక్చర్‌ను బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంగా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్‌తో కలిసి ఇటీవల ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రస్తుతం ఉన్న కూరగాయల మార్కెట్ ఆవరణలోనే రూ.5 కోట్లతో నిర్మింప బడుతోందని చెప్పారు. బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం పనులకు సంబంధించి రెండు మూడు రోజుల్లోనే టెండర్లు పిలవడం జరుగుతుందని వివరించారు. త్వరలోనే పనులను కూడా చేపడతా మని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేదుకు ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా బ్యాట్మింటన్ క్రీడాకారులు ఎమ్మెల్యే విజయరమణరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు.




## మంథని హమాలీ సంఘం కార్యవర్గం ఎన్నిక

**మంథని, ప్రభాతవార్త:**

మంథని హమాలిసంఘం నూతన కార్యవర్గం ఎన్నికయ్యారు. ఆదివారం మంథని పట్టణం హమాలి సంఘం కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని కార్మికులు ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కోశెట్టి సురేష్ వ్యవహరించారు. అధ్యక్షుడిగా మిట్ట గట్టయ్య, ఉపాధ్యక్షుడిగా రంగు కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి మల్లేష్, సహాయ కార్యదర్శిగా మర్రిపెల్లి రాజు, ఆర్థిక కార్యదర్శిగా గుర్రాల సమ్మయ్య, కార్యవర్గ సభ్యులుగా బిరుదు శంకర్, మండల శ్రీనివాస్, నరెడ్ల రవి, ఒడుపుల మహేష్, కొత్త రవి, బుక్క పుల్లయ్య, లక్కం రాజేందర్, కొట్టే మల్లయ్య, ఉడుత రవి, కటుకు అనిల్, మేడ రవిలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మిట్ట గట్టయ్య మాట్లాడుతూ...కార్మికుల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని, కార్మికుల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తామని వారు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆగస్టు 15 నుంచి సమ్మె తప్పదు

తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
పూసాల రమేష్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఆగస్టు 15 నుంచి సమ్మె తప్పదని ఏఐటీయుసి అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెరుగుదల కొరకు గత 23 సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసినదేనని, ఏ ప్రభుత్వం వచ్చిన ఎన్నికలకు ముందు వేతనాలు పెంచుతాం విద్యార్థులకు మంచి భోజనం అందేలాగా మెను రేట్లు పెంచుతాం అని తెలుపుతూ అరకొరగా పెంచుతూ ఏడాదికి ఒకసారి కూడా డబ్బులు చక్కగా చెల్లించకుండా ఉద్దెర భోజనం నడిపిస్తున్నదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజే కాంగ్రెస్ మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరిస్తామని, 10వేల రూపాయలు చెల్లిస్తామని తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు గడుస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యపై పలకడం లేదని అన్నారు. అంగన్‌వాడీలకు ఏవిధంగా సామగ్రి సరఫరా చేస్తున్నారో అలాగే సరఫరా చేయాలని, రూ.10వేల కనీస వేతనం చెల్లించాలని, ఆగస్టు 14 లోపు సమస్య పరిష్కరించకుంటే ఆగస్టు 15 నుండి పెద్దపల్లి జిల్లాలో నిరవధిక సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## 11న హైదరాబాద్ లో నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయండి

చందుపట్ల జనార్దన్

**జమ్మికుంట / హుజురాబాద్, ప్రభాత వార్త:**
11న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాను విజయవంతం రావడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల పెన్షనర్లు హైదరాబాద్ కు తరలిరావాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడు తూ ప్రభుత్వ విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన వారి సమస్యలు పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ ప్రభుత్వం వారిని మానసిక వేదనకు గురి చేస్తుందని అన్నారు. ఏప్రిల్ 2024 నుండి పదవి విరమణ పొందిన



ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికి పెన్షనరి బెనిఫిట్స్ ఇప్పటి వరకు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. జులై 2023 నుండి నూతన పిఆర్సీ అమలు చేయకుండా ఐదు డిఏలను పెండింగ్ లో పెట్టి రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుండడంతో పెన్షనర్స్ ఎంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, వృద్ధాప్యంలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులపై ఇది మరింత ప్రభావం చూపుతుందని అన్నారు. పెన్షనర్స్ కు ఈహెచ్ఎస్ స్కీమును అందుబాటులోకి తీసుకొని రావాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి, పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పెన్షనర్లకు సంబంధించిన అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమన్వయ సమితి తమకు సంబంధించిన అనేక సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 11న పెన్షనర్ల ఛలో హైదరాబాద్ మహాధర్నాను తలపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దం అశోక్, గౌరవ అధ్యక్షుడు కట్ట నాగభూషణ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

**ఓదెల, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది . ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం కావడంతో భక్తుల సందడి ఎక్కువ ఉండడంతో స్వామి వారి దర్శనానికి ఎక్కువ సమయం పట్టింది. భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం అని ఓదెల మల్లన్న అని భక్తులు భావిస్తుంటారు. ఆలయ పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తులకు ఉన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో బి సదయ్య, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి అన్నీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## కరెంటు అంతరాయంతో ఇబ్బంది పడుతున్న రైతులు

పొలాలు నాటు వేసే సమయంలో కరెంటు తిప్పలు

**బీర్ పూర్ ప్రభాత వార్త:**
జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని చుట్టుపక్కల గ్రామాలలో గత మూడు రోజులుగా ఉదయం నుండి సాయంత్రం వరకు కరెంటు కోతలతో సామాన్య ప్రజలు ముఖ్యంగా రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలుపుతున్నారు. ప్రస్తుతం పొలాలలో నాట్లు వేసే సీజన్ కావడంతో పొలాలు దుక్కిదున్నీ జంబు కొట్టే సమయానికి కరెంటు లేక పొలాలలో నీరు ఉండక అవస్థలు పడుతున్నట్లు రైతులు తెలుపుతున్నారు. గత మూడు రోజులుగా వాట్సాప్ గ్రూప్ లలో ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారు విద్యుత్ అంతరాయం కు సంబంధించి సమాచారాన్ని వెంట వెంటనే అందిస్తున్నారు. విద్యుత్ మరమత్తులు నిర్వహిస్తున్నట్లు . విద్యుత్తు అంతరాయం విద్యుత్ అధికారుల వల్లనా కాకపోయినప్పటికీ పొలాలు నాట్లు వేసే సమయంలో మరమత్తులు నిర్వహణతో కరెంటు కోతల తో ఇబ్బందులు ఎదుర్కోవడం చాలా ఇబ్బందికర పరిస్థితి ఉందని రైతులు తెలుపుతున్నారు. ఉదయం వేళలో కాకుండా రాత్రి వేళలో కూడా నిరంతరం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు విద్యుత్ అంతరాయ సమస్య గురించి ఆలోచించి ఎటువంటి అంతరాయాలు కలగకుండా మరమ్మత్తులు వీలైనంత తొందరగా పూర్తి అయ్యేవిధంగా చూసుకోవాలని గ్రామాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా పొలాలు నాట్లు అయ్యేవరకు నిరంతర విద్యుత్ అందే విధంగా చూడాలని బీర్ పూర్ మండల రైతులు కోరుతున్నారు.

## వైభవంగా నూతన కోనేరు ప్రారంభం

లక్ష తులసీ అర్చనలు

**మెళ్లచెరువు ,ఆగస్టు 3, ప్రభాతవార్త:**
మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలోగల రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ ప్రియానగర్ కాలనీలో ఆదివారం శ్రావణ మాసోత్సవా ల కార్యక్రమాలలో భాగంగా శ్రీకోదండరామాలయంలో లక్ష తులసీదళాలతో లక్షపత్రి పూజలు అత్యంత వైభవంగా నిర్వహించి నూతన కోనేరును ప్రారం భించారు. కోనేరు ప్రాంగణంలో శ్రావణ అభిషేకములు, జలాభిషేకములు, గోమాతకు ప్రత్యేక పూజలు, విశేష ఆరాధనలు, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కార్మికులు, కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

**మంథని, ప్రభాతవార్త:**

ఆర్యవైశ్య సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు నలమాస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఆదివారం మంథని పట్టణం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సోమాజిగూడ వారి సౌజన్యంతో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా అధ్యక్షుడు నలమాస్ ప్రభాకర్ ప్రారంభించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్నారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది మందులు పంపిణీ చేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో డాక్టర్లు గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్, ఆర్థోపెటిక్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, జనరల్ ఫిజీషియన్ పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కోలేటి రమేష్, జనరల్ సెక్రటరీ ఎల్లంకి లింగమూర్తి, కోశాధికారి ఎల్లంకి రాజేందర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, మహిళ కార్యవర్గ విభాగం అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో రూ.97 లక్షల ఉపాధి పనులు

**మేళ్లచెరువు ఆగస్ట్ 3 ప్రభాతవార్త:**
స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024..25 కాలంలో జరిగిన పనుల గురించి సోషల్ ఆడిట్ సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఉపాధి నిధుల ద్వారా జరిగిన రూ.97 లక్షల 37 వేల పనులను ప్రజలకు వివరించారు. ఎర్రగట్టుతండాలో జరిగిన గ్రామసభలోరూ.10 లక్షల 60వేల ఉపాధి పనులను ప్రజలకు వివరించారు. మంగలికుంటతండలో జరిగిన గ్రామసభలో రూ.18 లక్షల 28వేల ఉపాధి పనులను ప్రజలకు వివరించారు. కప్పలకుంటతండాలో జరిగిన గ్రామసభలో రూ.21 లక్ష 7వేల ఉపాధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సభలలో ఉపాధి హామీ అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కన్నెకంటి శైలజ,ఇంజనీరింగ్ కన్సల్టెంట్ అల్లుబెల్లి సందీప్‌రెడ్డి, ఎస్ఆర్‌పి కోలపాక సురేంద్రబాబు, కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, షేక్ మోసిన్, బాణోతుసునిత, కొత్తఉపేందర్, రాంబాబు, కృష్ణవేణి, తేజశ్రీ, శ్రీలత, వీరలక్ష్మి, వంశీ, శిరీష, నవీన్, ఉపాధి హామీసిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజేపి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

ఎండపల్లి, ప్రభాతవార్త:

స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష  యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని రాష్ట్ర, నియోజకవర్గ, బిజెపి నాయకులు పేర్కొన్నారు, మండలంలోని పాత గూడూరు లో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రావు హన్మంత రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్థానిక ఎన్నికల సన్నాహాక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మపురి నియోజకవర్గ సంపర్క అభియాన్ ఇంచార్జీ అలాగే రాష్ట అధికార ప్రతినిధి సారంగుల అమర్నాథ్ ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి కన్నం అంజయ్య,ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు,మండల ఎన్నికల ప్రభారీ మేడవేని శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే పంచాయతీ ఎన్నికల్లో గెలుపె లక్ష  యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావు హన్మంత రావు,మండల ప్రధాన కార్యదర్శులు పొన్నం నరేష్, మేడిపల్లి రాజశేఖర్, మంచికట్ల రవి, బూత్ అధ్యక్షులు కొయ్యడ రజనీకాంత్ ,మెట్టపల్లి



సాగర్,ఉపాధ్యక్షులు గోపనవేణి గంగాచలం ,వ్యాల్ల పున్నం రెడ్డి, మండల కార్యదర్శులు ,శక్తి కేంద్ర ఇన్చార్జ్ లు,బిజెవైయం మండల అధ్యక్షులు జక్కుల సాగర్,కిసాన్ మోర్చ అధ్యక్షులు జిట్టవేణి రమేష్, మండల నాయకులు, జిల్లా నాయకులు, వివిధ పదాదికారులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న దేవదాయశాఖ అడిషనల్ కమిషనర్

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ  మ్మనరసింహస్వామి దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ కూరాకుల జ్యోతి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్,ఆలయ ఈవో శ్రీనివాస్ లు స్వామివారి చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## అడవుల అభివృద్ధికి అటవి శాఖ చేయుత

మేడారం ప్రభాతవార్త ఆగస్టు 03:



అడవుల అభివృద్ధికి చేయుత నిచ్చేందుకు అటవీశాఖ చర్యలు చేపట్టింది. మేడారం సమీపంలోని అడవులు రెండెండ్ల కిందట ఇదే ఆగస్టు లో 30 తేదిన గాలి దుమారంతో కూడిన సుడిగాలి వచ్చి అడవులను కూల్చివేసిన విషయం విదితమే. అప్పటినుంచి అటవీశాఖ ఉన్నతాదికారులు ప్రణాళికలు రూపొందించారు. కూలిన చెట్లను అభివృద్ధి చేయాలనే లక్ష  యంతో అభివృద్ధి పనులు చేపట్టారు. చెట్లను పెంచుటకు పటిష్టమైన పనులు చేస్తున్నారు. డి ఎఫ్ ఓ ,,,ఎఫ్ ,డి ఓ పర్యవేక్షనలో రేంజర్ సిబ్బందితో ఎల్లవేళల విధులను నిర్వహిస్తున్నారు. కూలినచెట్ల చుట్ల చుట్టు పెన్సింగు వేయించడం, చెట్లను పర్యవేక్షణ, పరశీలించుటకు, పెద్దది వాచ్ టవర్ ను నిర్మిస్తున్నారు. లక్షలాది రూపాయలను వెచ్చించి దీనిని ఏర్పాటు చేస్తున్నారు. అడవులు చిక్కబడి ఉన్నందున ఈ వాచ్ టవర్ ఎక్కిచూస్తె ఎటు 2, లేక 3 కిలోమీటర్ల దూరం పరిదిలో ఏమి జరుగుతున్నది. పరశీలించవచ్చును. అంతెకాకుండా అడవుల్లోని చెట్లమద్యలో దారులు, మామూలు మట్టిరోడ్లను ఏర్పాటు చేస్తున్నారు,, ఈపనులను ఇద్దరు ఉన్నతాదికారులు పరశీలిస్తున్నారు, రేంజర్ ఎల్లవేళల విదులను నిర్వహిస్తు పనులు చేపిస్తున్నారు ఆహర్నిశలు అడవుల అభివృద్ధి, వన్యప్రాణుల సంసరక్షణ, మొక్కల పెంపకం చెక్ పోస్టువద్ద ఉండటం పర్యవేక్షన చేస్తున్నారు, కూలిన అడవులు సంరక్షణలో మేడారం,,తాడ్వాయి,వైల్డ్ లేఫ్ అదికారులు, సిబ్బంది కృసిని అటవీశాఖ రాష్ట ఉన్నతాదికారులు అభినందిస్తున్నారు. మేడారం సందర్శించిన సందర్బంగా మంత్రిసీతక్క, కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,అదనపు కలెక్టర్ పరశీలించారు ప్రదానరోడ్డు నుంచి మేడారం సమీపం వరకు కూలిన అడవుల పరిరక్షణ చేయడం, ఎల్లవేళల రోడ్డువెండి విదులు నుర్వహిస్తూ, కనిపించడం, ఎండి,వాన అనకుండా పర్యటించడం చూసి అభినందనలు తెలిపుతున్నారు.

## ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ జె యు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి లు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో ఘన నివాళ్లు అర్పించినారు. ఈ సందర్భాన్ని పుష్కరించుకుని డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూదేశానికి అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోనుటకై ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు బడుగు, బలహీన వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం అవుతున్నారు అంటే అంబేద్కర్ చేసిన కృషి ద్వారానే సాధ్యమైందని అన్నారు. వారి జీవితాన్ని త్యాగం చేసి అణగారిన, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి రాజ్యాంగ బద్దంగా సాధించి చట్టరూపంలో కార్యరూపం సాధించుటకు అహర్నిశలు పాటుపడ్డారు. ఆనాటి కాలంలో అంబేద్కర్ ఎదురుకున్న సంఘటనలను భవిష్యత్ తరాలకు మళ్ళీ రావద్దని రిజర్వేషన్స్ అనే రక్షణను, రాజ్య పదవులను రిజర్వేషన్స్ ప్రకారం కేటాయించి అందులో వారే పోటీ చేసి పరిపాలనలో భాగస్వామ్యం అయ్యేలా ఆలోచన చేసిన వారి మేధస్సు ఎలా సాధ్యమైందో అశ్చర్యం వేస్తుందన్నారు. విదేశాలకు వెళ్లి న్యాయశాస్త్రంలో పట్టాపొంది అట్టి జ్ఞానంతో దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పని చేసిన వారి సేవలు అనిర్వచనీయమన్నారు. అనంతరం ఐ.జె.యు జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి మాట్లాడుతూ ఆనాటి సమాజంలో అంటరాని కులంగా పాటించబడిన మహర్ కులం లో జన్మించిన అంబేద్కర్ కేవలం చదువు ద్వారానే ప్రపంచ మేధావిగా గుర్తించబడ్డారని కొనియాడారు. వర్గాల సంక్షేమం, హక్కుల కోసమే పోరాడరని అన్నట్టు. అంబేద్కర్ ఆశయాలను భవితరాలకు అందించు కార్యక్రమం లో అన్ని రకాలుగా తమ అసోసియేషన్ సహకారం అందిస్తుందని తెలిపారు. అనంతరం నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐజేయు ట్రెజరర్ సిరిసిల్ల వేణుగోపాల్ , సహాయ కార్యదర్శి రాజ్ కుమార్ , టి డబ్ల్యూ జె ఎఫ్ ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ రావు, సహాయక కార్యదర్శి తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతుల కాంతారావు , మట్టి పూలు ఎడిటర్ తక్కళ్ళ దేవయ్య , అక్షర న్యూస్ ప్రతినిది ప్రసాద్ , అంబేద్కర్ సంఘం నాయకులు రిటైర్డ్ ఎంఈఓ మద్దెలనారాయణ , కాయితి శ్రీనివాస్, బొల్లం ప్రభాకర్, దాసరి లచ్చయ్య, కంటె అంజయ్య, దాసండ్ల కమలాకర్,జవ్వాజి శంకర్, చెటపెల్లి రాజనర్సు,నర్ర రాజేందర్, బుయ్య శాంతయ్య, మూగల జలందర్, బత్తుల రాజేందర్, శ్రీపతి మనోహర్, గుంటూరు నారాయణరెడ్డి,సుద్దాల జలాదిశ్వరి అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## విశ్వబ్రాహ్మణ సంఘ బలోపేతానికి కృషి

ఎండపల్లి ప్రభాతవార్త:



మండల విశ్వబ్రాహ్మణ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని సంఘ నాయకులు పేర్కొన్నారు,గత రెండు నెలల క్రితం మండల విశ్వబ్రాహ్మణ సంఘం పాలక వర్గంలో కొంతమందిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్న విషయం విధితమే కాగా మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన పాలక మండలి సభ్యులు పలువురు సభ్యుల సమక్షంలో స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి ఆలయంలో ఆదివారం రోజున ఇంకొంతమందిని ఏకగ్రీవంగా ఎన్నుకొని మండల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా సీపెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శిగా నాగసముద్రాల శ్రీనివాస్, కోశాధికారిగా మడుప మనోహర్, ఉపాధ్యక్షుడిగా సింహరాజు సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవాధ్యక్షుడిగా ఎర్రోజు వెంకటాచారి అలాగే మండలం లోని పలు గ్రామాల నుంచి పలువురు సలహాదారులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల విశ్వబ్రాహ్మణ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని సభ్యులందరూ సహకరించాలని కోరారు,ఈ కార్యక్రమంలో పలు గ్రామాల విశ్వబ్రాహ్మణులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సన్మానించారు. మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నిక కాగా ఆదివారం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మున్నూరు కాపు సంఘం పట్టణ శాఖ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్ తో పాటు కార్యవర్గాన్ని మంత్రి సన్మానించారు.

## సి.సి. కెమెరాలను ప్రారంభించిన ఎస్.ఐ

గోవిందరావుపేట ప్రభాతవార్త:

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రిచవచ్చుని ఎస్.ఐ. అచ్చు కమలాకర్ అన్నారు. పై అధికారుల ఆదేశానుసారం ఎస్.ఐ. సూచన మేరకు, గోవిందరావుపేట మండల కేంద్రంలో వ్యాపారులు శ్రీనివాస్, బాలాజీ ఫర్టిలైజర్స్ , రమణ, వంశీ ఫర్టిలైజర్స్ షాపు లో ఏర్పాటు చేసిన సీ.సీ. కెమెరాలను ఆదివారం ఎస్సై ప్రారంభించారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మండలంలో నేర నియంత్రణ కొరకు వ్యాపారస్తులు కెమెరాలు పెట్టుకోవాలని,వారి షాపు పరిసరాలు కనిపించేలా , కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, తెలిపారు, నేరాలను పరిష్కరించడంలో సీసీ కెమెరాలో, నమోదయిన దృశ్యాల ఆధారంగా నేరస్తులను గుర్తించడంతో పాటు, నేరం జరిగిన తీరును తెలుసుకోవడం సులభమవుతోంది అని అన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తాం

## -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రామడుగు ప్రభాత వార్త:



రేషన్ కార్డు కలిగి ఉండాలన్న ప్రతి పేదోడి కళను సాకారం చేస్తూ రామడుగు మండలం షానగర్ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధ్యక్షతన జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి సంక్షేమం రవాణా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు ఆహార భద్రత ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల ఊసే లేకుండా పేదోళ్ల పొట్ట కొట్టారని, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా నియంత పరిపాలన కొనసాగించారన్నారు. కానీ మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా పేదోడి కడుపు నింపాలన్న సంకల్పంతో సన్న బియ్యం పంపిణీ చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియని ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గంలో ఇరిగేషన్ కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న అన్ని పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని, చొప్పదండిలో ప్రతీ ఎకరానికి సాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకుని తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా నీతి నిజాయితీతో కూడిన ప్రజా పరిపాలన అందిస్తున్న ఆయన్ని మళ్ళీ అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ ఆలం గౌస్ పాషా సివిల్ సప్లైఅధికారులు, రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అమలు చేయకుంటే సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తాం

## -55 మందికి కేవలం 5గురిని మాత్రమే అన్‌ఫిట్ చేయడం దారుణం

## -టిబిజికెఎస్ ఇన్‌ఛార్జి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని టిబిజికెఎస్ ఇన్‌ఛార్జి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో 9 నెలల తర్వాత జ్యూలై 30, 31న జరిగిన మెడికల్ బోర్డుకు పిలిచిన ఉద్యోగులలో 55 మందికి కేవలం 5గురిని మాత్రమే అన్‌ఫిట్ చేయడం దారుణమన్నారు. మైనింగ్ స్టాఫ్‌కు సూటబుల్ జాబ్ అని చెప్పి జనరల్ అసిస్టెంట్‌గా మార్చడం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యమని పేర్కొన్నారు. గతంలో మాజీ సిఎం కెసిఆర్ వందకు వంద శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరారని, మెడికల్ బోర్డుకి ఇబ్బంది జరుగుతుందని 80 నుండి 90శాతం ఇన్వాల్యుయేషన్ చేశారన్నారు. 19వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఇప్పటి పరిస్థితి చూస్తే రాబోయే రోజుల్లో కారుణ్య నియామకాలను కనుమరుగు చేసే పరిస్థితి కనబడుతుందని పేర్కొన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయి మంత్రులు, ఎమ్మెల్యేలు ఆధిపత్యం నడుస్తుందని, టిబిజికెఎస్‌లో పనిచేసే నాయకులను ఇబ్బంది పెట్టే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. రాజకీయ జోక్యంతో ట్రాన్స్‌ఫర్ అయిన టిబిజికెఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, జావిద్ పాషా, కొమురయ్యల ట్రాన్స్‌ఫర్‌లను వెంటనే రద్దు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. సింగరేణిలో రక్షణ వైఫల్యాలు



జరుగుతున్నాయని, మందమర్రిలో జరిగిన ప్రమాదంలో ఎస్‌డిఎల్ యాక్టింగ్ ఆపరేటర్ రాచపల్లి శ్రావణ్ కుమార్ మరణించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రక్షణ కమిటీ సమావేశాలు ఏడాదినాలో జరగడం లేదన్నారు. యాజమాన్యం రక్షణపై శ్రద్ధ లేకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మెడికల్ బోర్డులు అప్లై చేసుకున్న వారందరిని అన్‌ఫిట్ 100శాతం చేస్తామని, ఎలక్షన్ల ముందు వాగ్దానాలు చేసి ఎఐటియుసి, ఐఎన్‌టియుసి నాయకులు కార్మికుల నోట్లో మట్టి కొట్టారని, 30, 31 తేదీల్లో జరిగిన మెడికల్ బోర్డును పున సమీక్షి ంచి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధు, టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, మాదాసు రామ్మూర్తి, నూనె కొమరయ్య, వడ్డేపల్లి శంకర్, నాగెల్లి సాంబయ్య, మేడిపల్లి సంపత్, చెల్పూరి సతీష్, మాకు రమేష్, అన్వేష్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ముదంనపల్లి రాజేశం, చిలకలపల్లి శ్రీనివాస్, చల్లా రవీందర్ రెడ్డి, దూట శేషగిరి, కొంద్ర అంజయ్య, వాసార్ల జోసెఫ్, బొడ్డు రమేష్, రొడ్డ సంపత్, పులిపాక శంకర్, మీసరాజు, మురళీ తదితరులున్నారు.

# అల్లుడు హరీష్ రావు, మామ కేసీఆర్ నీటి జలాల దొంగలు

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అల్లుడు హరీష్ రావు, మామ కేసీఆర్ నీటి జలాల దొంగలు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో గల గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చుక్క నీరు లేకుండా ఈ ప్రాంత రైతన్న ఎండబెట్టి మెదక్ జిల్లాకు ఈ ఈ ప్రాంత రైతుల పొట్ట కొట్టి మెదక్ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు ఈ ప్రాంత నీటి వనరులు దోచుకెళ్ళి అల్లుడు హరీష్ రావు, మామ కేసీఆర్ రైతుల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు. అంతేకాకుండా కనీసం షట్టర్లు పోతే కూడా డి83 మెయిన్ కెనాల్ 27 ఎల్ 17 కెనాల్ కు సంబంధించిన ఒక్క తూము కూడా రిపేర్ చేయకుండా లైనింగ్ పోతే నిర్మాణం చేయకుండా ఈ ప్రాంత రైతాంగాన్ని పొట్ట కొట్టిన చరిత్ర బి ఆర్ ఎస్ ప్రభుత్వందని, రైతుల ఉసురు పోసుకుందని ద్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పత్తిపాక నర్సింగ్పూర్ రిజర్వాయర్ తో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు సహకారంతో ఈ ప్రాంత రైతంగానికి నీళ్ళు అందించి సస్యశ్యామలం చేస్తామని ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో రాబోయే 2028, 2029 సంవత్సరంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష ను నెరవేరుస్తామని తెలిపారు. ఆయకట్టు స్థిరీకరణ జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరితగతిన జీవోలు తీసుకువచ్చి ఈ ప్రాంత ప్రజల సస్యశ్యామలంగా ఉండే విధంగా మరింత ముందుకు వెళ్లే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు లక్షల 25 వేల ఆయకట్టు ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా పత్తిపాక రిజర్వాయర్ చేపట్టినట్లయితే రామగుండం, మంథని, కాల్వ శ్రీరాంపూర్, ధర్మారం ఓదెల, ఈ ప్రాంత ప్రజలకు పంటలు ఎండిపోకుండా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఐదు లక్షల 40 వేల ఎకరాలకు ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ ద్వారా రైతులకు సాగునీరు అందించేవారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఎన్నడు లేని విధంగా టెల్ ల్యాండ్ ప్రాంతాలకు ఏ ఒక్క ఎకరం పంటలు ఎండిపోకుండా ప్రజా ప్రభుత్వం నీరు అందిస్తుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టే కోల వేణుగోపాల్, సూర సమ్మయ్య పర్శ వేణి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేది ఎప్పుడో ?

## -బిల్లులు మంజూరీకాక మధ్యలో నిలిచిన బ్రిడ్జి పనులు- గ్రామస్తులకు తప్పని తిప్పలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని యామాపూర్ ఫకీర్ కొండాపూర్ గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న వంతెన పనులు బిల్లులు చెల్లించలేక పోవడం వల్ల నిలిచిపోయాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామానికి వెళ్లడానికి రెండు రోడ్డు మార్గాలు ఉన్నాయి. ఒకటి ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామం నుంచి వెళ్లేదారి, రెండవది మల్లాపూర్ మండలం నడికుడ గ్రామం నుంచి వెళ్ళేది. అయితే ఈ రెండు రోడ్డుమార్గాలలో లెవెల్ వంతెనలు ఉండడం వల్ల ప్రతి వర్షాకాలంలో వాగుల వరద ఉధృతికి రాకపోకలు నిలిచిపోతాయి. మరో మార్గం గ్రామానికి వెళ్లేందుకు లేకపోవడంతో వర్షాకాలం వాగులు ఉప్పొంగిన ప్రతిసారి గ్రామంలో నుంచి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. గ్రామానికి వెళ్లేందుకు వీలు కాకపోవడంతో



ఒక్కోసారి విద్యార్థులకు యామాపూర్ గ్రామంలో బస ఏర్పాటు చేసిన రోజులు లేకపోలేదు. దీంతో లో లెవెల్ వంతెన స్థానంలో హై లెవెల్ వంతెనల నిర్మాణానికి అప్పటి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రూపాయలు 2 కోట్ల 77 లక్షల 57 వేల ఆర్ అండ్ బి నిధులతో పకీర్ కొండాపూర్ యామాపూర్ గ్రామాల మధ్యన వంతెన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మెట్ పల్లి పట్టణానికి చెందిన హిమాలయ కన్స్ట్రక్షన్స్ పనులు దక్కించుకొని వంతెన నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటివరకు 80శాతం పనులు పూర్తయి వంతెన పిల్లర్ల వరకు నిర్మాణం జరిగింది. అయితే ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా బిల్లు మంజూరి కాకపోవడంతో గుత్తేదారు నిర్మాణ పనులు నిలిపివేశాడు. గత వర్షాకాలం వర్షాల వల్ల తాత్కాలికంగా ఏర్పాటుచేసిన రోడ్డు కోతకు గురై రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. రెండుసార్లు కోతకు గురి కావడంతో కాంట్రాక్టర్ తాత్కాలికంగా మరమ్మతులు చేశాడు. గ్రామస్తులు పూర్తి మరమ్మత్తులు చేసి రాకపోకలు వీలుగా ఏర్పాటు చేసుకున్నారు. మళ్లీ ఎప్పటిలాగే ఈ వర్షాకాలంలో కూడా వరదలు వచ్చి తాత్కాలిక రహదారి కోతకు గురై రాకపోకలు ఆగిపోతాయోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే పక్కనే ఉన్న నిర్మల్ జిల్లా ఖానాపూర్, కడెం తదితర ప్రాంతాలకు దూర భారం తగ్గుతుందని గ్రామస్తులు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే బిల్లులు మంజూరు చేయించి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### ◆వంతెన నిర్మాణం పూర్తయ్యేలా చూడాలి

### గుంటి దేవయ్య మాజీ సర్పంచ్



ఫకీర్ కొండాపూర్‌వంతెన నిర్మాణం పూర్తయ్యేలా చూడాలి గ్రామానికి ఉన్న రెండు రోడ్డు మార్గాలు వర్షాకాలంలో వచ్చే వరదల వల్ల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుందని. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు, వంతెనకు అవతల వైపు ఉన్న పొలాలకు వెళ్లే రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. తాత్కాలిక రహదారి కోతకు గురైతే వారం పది రోజుల వరకు గ్రామస్తులు, రైతులు, విద్యార్థులు తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని బిల్లు మంజూరు అయ్యేలా చూసి వంతెన నిర్మాణం పూర్తయ్యేలా చూడాలి.